అనుదినం.. జనస్వరం

నిజామాబాద్-కామారెడ్డి

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

12 పేజీలు

మంగళవారం 29 ఆగస్టు 2023



నవతెలంగాణ 8వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

దట్టమైన అడవిలో.. అందాల జలపాతం

- కనువిందు చేస్తున్న సిర్నాపల్లి వాటర్‌ఫాల్
- 151 ఏళ్ల నాటి కట్టడం
- ఏటా పెరుగుతున్న పర్యాటకులు

4లో..

ఆహ్లాదాన్ని పంచుతున్న పల్లెప్రకృతి వనాలు

- ప్రతి గ్రామంలో ఏర్పాటు

5లో..



ఒకవైపు విద్యాబోధన.. మరోవైపు కళా ప్రదర్శన

- ఆదర్శంగా నిలుస్తున్న ప్రధానోపాధ్యాయుడు
- పలువురి చేత ప్రశంసలు

8లో..



ప్రజల పక్షాన.. నిత్య పోరాటం

- 9వ వసంతంలోకి 'నవతెలంగాణ'
- ప్రజల సమస్యలు పాలకుల దృష్టికి..

నవతెలంగాణ-నిజామాబాద్



నవతెలంగాణ.. ప్రజల గొంతుక. ప్రగతిశీల భావాలకు వేదిక. కార్పొరేట్ పత్రికల్లా దీనికి పెట్టుబడిదారులు లేరు. దీనికి ప్రజలే పునాది. నిఖార్సయిన జర్నలిజం, నిబద్ధతతో కూడిన సిబ్బంది, విలేకర్ల అంకితభావమే పత్రికకు కొండంత ధైర్యం. అందుకే ఎవరికీ భయపడకుండా, దేనికి తరగకుండా తెలంగాణ ప్రజల కోసం నిరంతరం అక్షర సమరం చేస్తున్నది. అణగారిన వర్గాల గొంతుకగా, అణిచివేయబడిన కార్మికులకు అండగా ముందుకు సాగుతున్నది. విద్యార్థి, మేధావులు చర్చలకు వేదికగా, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలకుల వైఖరిపై ఎప్పటికప్పుడు కథనాలను ప్రచురిస్తూనే ఉంది. అనుదినం.. జనస్వరంతో ఎనిమిది వసంతాలు పూర్తి చేసుకుని సగర్వంగా తొమ్మిదో వసంతంలోకి అడుగుపెట్టింది..

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించాక ఎన్నో పత్రికలు పుట్టుకొచ్చాయి. అందులో ఎన్ని ప్రజా సమస్యలు వెలికి తీస్తున్నాయి. ఎన్ని ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయనేది జగ మెరిగిన సత్యం. కాలంతో పాటు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నో మార్పులు వచ్చాయి. యూట్యూబ్ ఛానళ్లు పెరిగాయి. సోషల్ మీడియాలో ఎవరికివారే నచ్చింది రాసుకుంటున్నారు. అవసరమే కావచ్చు. కానీ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండాల్సిన "పత్రికలు పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న పరిస్థితి కూడా చాలానే చూస్తున్నాం. ప్రజల చేత ఎన్నుకోబడిన పాలకులు వారి బాగోగులు పట్టించుకోకుండా అలసత్వం ప్రదర్శిస్తే తట్టి లేపాల్సిన బాధ్యతను పత్రికలు విస్మరిస్తుంటే ప్రజల బాధలు ఎవరికి చెప్పుకోవాలి? వారి జీవితాలు ఏం కావాలి? అనేది నేడు ఆందోళనకరం. అవును.. ప్రశ్నిస్తే ప్రకటనలు ఇవ్వరేమోనని యాజమాన్యాల ఆందోళన, పాలకులకు 'జీ హుజూర్' అంటూ వార్తలు రాస్తూ దిగజారుతున్న దుస్థితి. కానీ నవతెలంగాణ లాంటి నిజాయితీ గల పత్రికకు ప్రజలతోనే తప్ప ప్రభుత్వాలతో పని లేదని చెప్పక తప్పదు. అందుకే సమాజంలో జరుగుతున్న కులవివక్ష, అణచివేత, అంటరానితనం, శ్రమ దోపిడీ, మూఢత్వం, మత తత్వం, విద్వేషపు రాజకీయాలన్ని రూపు చూపేందుకు పత్రిక నిరంతరం కృషి చేస్తున్నది. అందుకే ఎవరెన్ని ఉచ్చులు బిగించినా, పత్రిక గొంతు నొక్కాలని చూసినా అది సాధ్యం కాలేదు కదా.. మరింత పెద్ద ఎత్తున తెలంగాణ రాష్ట్రంలో జ్వలిస్తున్నది. ప్రజలకు దగ్గరవుతున్నది. నేడు దేశాన్ని కాషాయికరణ చేయాలనే కుట్రలు జరుగుతున్నాయి. కులం, మతం పేరుతో ప్రజలను విచ్ఛిన్నం చేస్తున్నారు. విభజించి, పాలించడం వారు చెప్పుకుంటున్న ధర్మం, మైనార్టీ ప్రభుత్వాలను పడగొట్టి అధికారంలోకి రావడం వారికి వెన్నతో పెట్టిన విద్య. చట్టసభల్లో ఉన్నవారే ప్రజాస్వామ్యపు హక్కులను నిర్బంధంగా కాలరాయడం వారి విధి నిర్వహణలో ఓ భాగమైంది. ప్రజలకు ఇష్టమైన తిండి తినే హక్కులేదు. నచ్చిన బట్ట కట్టుకునే పరిస్థితి లేదు. ఇలాంటి దేశంలో మనం జీవిస్తున్నామా అనే సందేహం రాకముందే కుల, మత రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలి. నాడు బ్రిటీష్ వారిని దేశం నుంచి తరిమికొట్టడానికి ప్రజలు జాతీయోద్యమం నిర్వహించి విజయం సాధించారు. అదే స్ఫూర్తితో చారిత్రాత్మక తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఈ నేల వేదికయింది. నిజాం నిరంకుశత్వానికి చరమగీతం పాడింది. అలాంటి తెలంగాణలో నేడు మతం మాటున హింస పెట్రేగిపోతుంటే సంధించాల్సిన అక్షరం పెట్టుబడి మీడియాలో వీగి పోతుంటే

మిగతా 2లో..

హస్తంలో ఆశావహుల సందడి



- టికెట్ల కోసం గాంధీభవన్‌లో ముగిసిన దరఖాస్తుల స్వీకరణ
- కామారెడ్డి జిల్లాలో 19 మంది దరఖాస్తులు
- ఉమ్మడి జిల్లాలో 52 మంది దరఖాస్తులు

నవతెలంగాణ-లింగంపేట్

హస్తం పార్టీలో ఆశావాహుల సందడి చోటు చేసుకుంది. నియోజకవర్గాల వారీగా పోటీచేసేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించగా.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వెల్లువల దరఖాస్తులు వచ్చాయి. బాన్సువాడ నియోజకవర్గం నుంచి ఏకంగా 12 మంది ఆశావహులు దరఖాస్తులు చేసుకోవడం గమనార్హం. అయితే అతి తక్కువగా కామారెడ్డి నియోజకవర్గం నుంచి షబ్బీర్ అలీ ఒక్కరే దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 25(శుక్రవారంతో) ముగిసింది. దరఖాస్తుల ఆధారంగా.. మూడు రకాల సర్వే ఆధారంగా టికెట్‌ల కేటాయింపు ఉండనున్నట్టు పార్టీ అధినేతలు ప్రకటించారు.

రానున్న శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు పలువురు గాంధీభవంలో దరఖాస్తు చేసుకున్నారు. కామారెడ్డి జిల్లా నుండి నాలుగు నియోజకవర్గాల నుండి 19 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో ముఖ్యంగా బాన్సువాడ నియోజకవర్గంలో 12 మంది టికెట్ కోసం దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. ఎస్సీ, ఎస్టీలకు 25 వేల రూపాయలు బీసీ ఓబీసీలకు 50 వేల రూపాయలు దరఖాస్తు రుసుముగా విధించారు. శుక్రవారం నాటికి గడు ముగిసింది. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న వివరాలను పిసిసి జిల్లాల వారీగా పేర్లను ప్రకటించింది. ఈనెల 25 తేదీలోగా డీడీలు తీసి ఉంటే దరఖాస్తు ఆలస్యమైన సమర్పించుకోవచ్చని పిసిసి అవకాశమిచ్చింది. ఈ నేపథ్యంలో దరఖాస్తు చేసుకున్న వారు పోటీపై ఆసక్తి చూపుతున్నారు.

కామారెడ్డి నియోజకవర్గంలో మాజీమంత్రి మహ్మద్ అలీ షబ్బీర్ నుంచి మాత్రమే దరఖాస్తు వచ్చింది. ఎల్లారెడ్డి నియోజకవర్గం నుండి పిసిసి ఉపాధ్యక్షులు మదన్ మోహన్, ఆ పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ వడ్డేపల్లి సుభాష్ రెడ్డి, తాడ్వాయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేశ్వర్‌రెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. అదేవిధంగా జుక్కల్ నియోజకవర్గం నుండి మాజీ ఎమ్మెల్యే గంగారం, పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, తోట లక్ష్మీకాంతరావు, అయ్యల సంతోషాలు నలుగురు దరఖాస్తు చేసుకున్నారు.

బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఏకంగా 12 మంది దరఖాస్తు చేసుకోవడంతో రాజకీయంగా చర్చ జరుగుతుంది. బాన్సువాడ బరిలో నిలిచేందుకు కాసుల బాలరాజ్, మాసాని శ్రీనివాస్ రెడ్డి, అనిల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అంబర్ సింగ్, రాజిరెడ్డి, చంద్రశేఖర్, ప్రతాప్ సింగ్, శ్రీనివాస్ గౌడ్, మోతిలాల్, రుద్రూర్ మాజీ సర్పంచ్ సోమశేఖర్, ఎలమంచిలి శ్రీనివాసరావు దరఖాస్తు చేసుకున్నారు.

ఉమ్మడి జిల్లాలో 52 దరఖాస్తు

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఉమ్మడి జిల్లాలో 52 మంది కాంగ్రెస్ టికెట్ కోసం గాంధీభవన్లో దరఖాస్తు చేసుకున్నారు. నిజామాబాద్ అర్బన్ నుండి 12 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో సీనియర్ నాయకులు సహా కొత్తవారు పోటీపై ఆసక్తి చూపుతున్నారు. బాల్కొండ నియోజకవర్గం నుండి నలుగురు దరఖాస్తు చేసుకున్నారు. ఆర్మూర్ నుండి 9 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఏదేమనప్పటికిని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గాల వారీగా గాంధీభవంలో కొత్తవారు పాతవారు సైతం అసెంబ్లీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకోవడంతో ఆశావాహులు కాంగ్రెస్ పార్టీలో అధికమయ్యారు.

అయితే సర్వేల ఫలితంగానే టికెట్‌ల కేటాయింపు ఉంటుందని మొదటి నుంచి కాంగ్రెస్ అధిష్టానం స్పష్టం చేస్తూ వస్తుంది. జనాధరణ, ప్రజల్లో గుర్తింపు ఉన్న వారికి ప్రాధాన్యతగా ఓట్ల కేటాయింపు చేయనున్నారు. ఇందుకోసం ఇది వరకే సర్వేలు చేపట్టినట్టు సమాచారం. దీంతో టికెట్ ఎవరికి వరించునోనని ఆశావహులు ఎదురుచూస్తున్నారు.

గ్రామ పంచాయతీలో అదనపు గది ప్రారంభం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన అదనపు గదిని సర్పంచ్ సక్కారం అశోక్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ సిబ్బంది అవసరాల కోసం 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.5లక్షలతో ఈ అదనపు గదిని నిర్మించినట్లు తెలిపారు. నూతనంగా నిర్మించిన అదనపు గదితో గ్రామ పంచాయతీలో గదుల కొరత తీరినట్లు అయ్యిందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కస్తూరి విక్రం, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యురాలు తోట జ్యోతి మనోహర్, వార్డు సభ్యులు నేల నీలిమ, గిరిజ, శారదా, ఎర్రవ్వ, శ్యామ్, గణేష్, సాగర్, పోషన్న, లావణ్య, ఇందుమతి, విజయ, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సెక్రెటరీ గంగారం, సెర్ప్ సీసీ భాగ్యలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు బి.మహేష్, ఎన్.రమేష్, ఎస్.నారాయణ, బందెల రాజు, పి.రాజు, జి.రాజు, ఎస్.సుమన్, మోహన్, ప్రశాంత్, తోట అప్పయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, సలహాదారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



అదనపు గదిని ప్రారంభించిన సర్పంచ్

ప్రజల పక్షాన.. నిత్య పోరాటం

-మొదటిపేజీ తరువాయి

'నవతెలంగాణ' లాంటి పత్రిక ప్రజల్ని చైతన్యం చేసే బాధ్యతను తన మీద వేసుకున్నది. రోజు రోజుకూ ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు పాలకులు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికలప్పుడు కండ్ల ముందు కనిపిస్తుంటే ఉచితాలు, పథకాల మీద చర్చలు జరుగుతుంటే ప్రజలు ప్రశ్నించడం మానేసి ఆశించేలా ఉండాలనేది పన్నాగం. వారి ప్రలోభాల్లో కొట్టుకుపోయే ప్రమాదం ముంచు కొస్తున్నది. ఇలాంటప్పుడే ప్రజాస్వామ్య నాలుగో స్తంభంగా పిలవబడుతున్న మీడియా తన సత్తా చూపాలి. అందుకే ప్రజా ఉద్యమాలు పెల్లుబుకుతున్న తరుణంలో వారికి అండగా నిలబడి వారి హక్కులకు మన గొంతుకను కలపాల్సిన అవసరం ఉన్నది. ప్రజా ఆకాంక్షలకనుగుణంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు అసంతృప్తితో ఉన్న మాట వాస్తవం. కానీ అంతకన్నా ముందుగా మతతత్వాన్ని ఎదుర్కోకుంటే ప్రశ్నించే హక్కును కూడా హరించే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికే ఎంతో మంది సాహితీకారులు, మేధావులపై ఉపా చట్టాన్ని ప్రయోగిస్తే వారంతా చెరసాలల్లో బంధీలుగా మగ్గుతున్నారు. ఇలాంటి సున్నితమైన, విపత్కర పరిస్థితుల్లో పత్రికలు అక్షరాలకు మరింత పదును పెట్టాలి. మతం మాటున జరుగుతున్న అరాచకాల్ని, అధికార వ్యామోహాన్ని ప్రజలకు అర్థం చేయించాలి. వారిని సరైన మార్గంలో నడిపించాలి.

ఘనంగా బోధన్ ఎమ్మెల్యే సతీమణి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-బోధన్

బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ సతీమణి ఆయేషా ఫాతిమా జన్మదిన వేడుకలను ఆదివారం రాత్రి సాలూర మండలంలోని జాడీజమాల్‌పూర్ గ్రామంలో గల వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులతో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం వృద్ధులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయేషా ఫాతిమా మాట్లాడుతూ ఆయేషా ఫౌండేషన్ తరపున వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రజిత యాదవ్, ఎంపీపీ బుద్దె సావిత్రి రాజేశ్వర్, ఏఎంసీ చైర్మన్ విఆర్ దేశాయి, వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ సాలూరా షకీల్, సర్పంచ్ జ్యోతి, మండల అధ్యక్షులు నర్సయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ సునీతా దేశాయి, పీఏసీఎస్ చైర్మన్ అంతయ్య, బోధన్ బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు గణేష్ పటేల్, బీఆర్ఎస్ నాయకులు గురు బ్రహ్మ, రాజేంద్ర పాల్గొన్నారు.



ఆయేషా ఫాతిమాకు కేక్ తినిపిస్తున్న మహిళ

తానకుర్ధు గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని తనకుర్ధి గ్రామంలో జెడ్పిటిసి కమల నరేష్, ఎంపీపీ లతా కన్నీరామ్‌తో కలిసి తనకుర్ధి సర్పంచ్ లతా భూషణ్ సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. జెడ్పిటిసి నరేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే గ్రామాలకు మహర్దశ వచ్చిందని ఎక్కడ చూసినా అభివృద్ధి కనిపిస్తుందన్నారు. రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సహకారంతోనే ఈ నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. జిల్లాలోనే అత్యధికంగా అభివృద్ధి పథకాలకు, నిధులను కేటాయించిన ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, తిరిగి మూడోసారి టికెట్ కూడా తనకే రావడం అటువంటి నాయకుడిని అత్యధిక మెజార్టీతో మనమందరం కలిసికట్టుగా పని చేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ముత్తన్న, మాజీ ఏఎంసీ డైరెక్టర్ రాజిరెడ్డి, మోసిన్, కిషన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ధీరజ్, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న జడ్పీటీసీ

వివేక్‌నగర్ తండాలో పశువులకు ఎఫ్ఎండీ వ్యాక్సిన్

- నట్టల నివారణ మాత్రలు


నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని వివేక్‌నగర్ తండాలో పశువులకు ఎఫ్ఎండీ వ్యాక్సిన్ వేసినట్టు మండల పశు వైద్యాధికారి శిరీష సోమవారం తెలిపారు. అదేవిధంగా పశువులు ఆరోగ్యంగా ఉండేందుకు, రోగ నిరోధక శక్తి పెంచేందుకు, నట్టల నివారణ మాత్రలు వేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ దూళిభాయ్, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




నవతెలంగాణ 8
నిజామాబాద్ జిల్లా మరియు
మండల, గ్రామ ప్రజలకు, రైతులకు మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,ప్రజా ప్రతి నిధులకు, అధికారులకు మరియు అనధికారులకు...
సుమలత గోపాల్ రెడ్డి
జెడ్‌పీటీసీ.
మీసాల మధుకర్ రావు
బీఆర్ఎస్ పార్టీ
మండల అధ్యక్షులు
అనూష ప్రేమ్ నాయక్
ఎంపీపీ
నిజామాబాద్ మండలం.
అన్నం సాయిలు
వైస్ ఎంపీపీ
నిజామాబాద్ మండలం.
నవ తెలంగాణ దినపత్రికకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు


నవ తెలంగాణ దినపత్రికకు..8వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
జిల్లా మరియు మండల ప్రజలకు,
పాఠకులకు, మిత్రులకు,
అధికారులకు
అనధికారులకు,
శ్రేయోభిలాషులకు,
నవ తెలంగాణ 8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కరటూరి సత్య నారాయణ
పీఏసీఎస్ చైర్మన్
జైతాపూర్
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలక వర్గము & సిబ్బంది


నవతెలంగాణ
నిజామాబాద్ జిల్లా
మండల గ్రామ
ప్రజలకు రైతులకు మిత్రులకు,
శ్రేయోభిలాషులకు ,
ప్రజా ప్రతి నిధులకు, అధికారులకు
మరియు మిత్రులకు..
నవ తెలంగాణ దినపత్రికకు 8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు..
మీ శ్రేయోభిలాషి....
నిజామాబాద్ జిల్లా


నవతెలంగాణ 8
నవ తెలంగాణ దినపత్రికకు..8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
జిల్లా మరియు మండల ప్రజలకు, పాఠకులకు, మిత్రులకు,
అధికారులకు అనధికారులకు, శ్రేయోభిలాషులకు,
నవ తెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నీరడి రవి కుమార్
మాజీ ఉప సర్పంచ్
బుడ్డ పోశెట్టి
సరిదాస్
సున్నపు ఒడ్డెన్న
మం॥ ఎడపల్లి, జిల్లా నిజామాబాద్.


జిల్లా మండల గ్రామ
ప్రజలకు రైతులకు
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
ప్రజా ప్రతి నిధులకు, అధికారులకు
మరియు మిత్రులకు..
నవతెలంగాణ
జి.మహేష్
ఎస్.ఐ నిజామాబాద్
రూరల్.
నవ తెలంగాణ దినపత్రికకు 8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు..
నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్
జిల్లా నిజామాబాద్.


నవతెలంగాణ 8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
నవతెలంగాణ
అనునిత్యం ప్రజలను అప్రమత్తంగా
చేస్తూ, అణగారిన వర్గాల గొంతుక
వినిపిస్తూ ముందుకు వెళ్తున్న
నవ తెలంగాణ దినపత్రికకు
సిబ్బందికి,
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
డా॥ కందెల సంతోష్ రెడ్డి
పశు వైద్యాధికారి
వేల్పూర్
పశు వైద్యశాల
మండలం వేల్పూర్


నవ తెలంగాణ దినపత్రికకు..
8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
నవతెలంగాణ
జిల్లా మరియు మండల ప్రజలకు,
పాఠకులకు, మిత్రులకు,
అధికారులకు అనధికారులకు,
శ్రేయోభిలాషులకు,
నవ తెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
24/7
Emergency
Services
HOSPITAL
లక్ష్మి గాయత్రి హాస్పిటల్
బస్‌డిపో పక్కన, సరస్వతినగర్, బోధన్.


నవతెలంగాణ 8
అనుదినం జన స్వరం అంటూ
వాస్తవలను వెలికితీస్తూ
ధైర్యంగా నిజాయితిగా ప్రజల
పక్షన వార్తలు రాస్తున్న
నవతెలంగాణ దినపత్రికకు,
సిబ్బందికి,
పాఠకులకు,
మిత్రులకు మరియు
శ్రేయోభిలాషులకు,
8వ వార్షిక మహోత్సవ శుభాకాంక్షలు.
జైడి చంద రవి
డి.సి.సి డెలిగేట్
సెక్రటరి
బద్దం సాగర్
కిసాన్ కాంగ్రెస్
మండల అధ్యక్షులు
అభినందనలతో..
కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు,
మండలం ముప్కాల్


నవతెలంగాణ 8
నవ తెలంగాణ దినపత్రికకు..
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
జిల్లా మరియు మండల ప్రజలకు
పాఠకులకు, మిత్రులకు,
అధికారులకు అనధికారులకు,
శ్రేయోభిలాషులకు,
నవ తెలంగాణ 8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
జుబైర్ అహ్మద్
బీఆర్ఎస్ నాయకులు
GMK ఇండస్ట్రీస్.


నవ తెలంగాణ దినపత్రికకు..
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
జిల్లా మరియు మండల ప్రజలకు
పాఠకులకు, మిత్రులకు ,
అధికారులకు
అనధికారులకు,
శ్రేయోభిలాషులకు,
నవ తెలంగాణ 8వ
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
రొట్టె అశోక్ పటేల్
ఎత్తొండ
పీఏసీఎస్ అధ్యక్షులు

దట్టమైన అడవిలో..
అందాల జలపాతం



జలపాతంవద్ద సందడి చేస్తున్న పర్యాటకులు

- కనువిందు చేస్తున్న సిర్నాపల్లి వాటర్‌పాల్
- 151 ఏళ్ల నాటి కట్టడం
- ఏటా పెరుగుతున్న పర్యాటకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

1872లో ఆనాటి సంస్థానాదీశులైన చీలం జానకి బాయి హయాంలో దాదాపు 3వందల ఎకరాలు సాగులోకి వస్తాయని సిర్నాపల్లిలో చెరువును నిర్మించారు. 151ఏండ్ల క్రితం సిర్నాపల్లి సంస్థానాధీశులు చీలం జానకి బాయి బండరాళ్లు, డంకు సున్నంతో చెరువును కట్టించారు. మట్టితో తూములను అనాటి ఇంజనీరింగ్ నైపుణ్యంతో నిర్మించారు. సిర్నాపల్లి సంస్థానంలోని గ్రామాల ప్రజలకు ఇది ఒక మహాఅద్భుత కానుకగా ఇచ్చారు.

నిజామాబాద్ నగరం నుండి సిర్నాపల్లి గ్రామం 32 కిలోమీటర్ల దూరంలో ఉంది. గ్రామం నుండి ఈ చెరువు 3 కిలోమీటర్ల దూరంలో అడవి కి ఆనుకుని ఉంది. బండ్లతోవ ఆధారంగానే నేటికీ రాకపోకలు సాగిస్తున్నారు. మొదటి విడత మిషన్ భగీరథలో భాగంగా ఈ చెరువు కట్ట, తూము, చెత్త చెదారం, పేరుకుపోయిన మట్టి తీయడానికి దాదావు దాదాపు 97 లక్షల పైచిలుకు నిధులను ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మంజూరు చేయించి పనులను చేయించారు.

ఇందల్ వాయి మండలంలోని సిర్నాపల్లి అటవీ ప్రాంతంలోని జానకీబాయి చెరువును అధికారులు పట్టించుకోకపోవడం వల్ల జలసవ్వడులను చూడలేకపోతున్నారని చెప్పావచ్చు చెరువు నిండినప్పుడల్లా జలపాతం పైనుంచి పారడం ఒక మంచి అనుభూతిని ఇస్తుందని పలువురు పేర్కొన్నారు

వీక్షకులకు పండగే ..

ఆహ్లాదం ఎంతో మధురం..

వర్షాలకు చెరువు నిండి అలుగుపై నుంచి పారుతున్న జలపాతం వీక్షకులను కనువిందు చేస్తోంది. ఈ రమణీయమైన అందాలను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండే కాకుండా హైదరాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, మహారాష్ట్ర నుండే కాకుండా పలు మండలాలు, గ్రామల నుండి ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు, ట్రాక్టర్లలో భారీ ఎత్తున పర్యాటకులు అనునిత్యం సందర్శిస్తూనే ఉన్నారు. జలపాతంలో స్నానాలు చేయడం పర్యాటకులను కట్టిపడేస్తున్నాయి. పెరుగుతున్న పర్యాటకుల సంఖ్య ఇతర వివరాలను ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అడిగి తెలుసుకున్నారు. జనకీబాయి చెరువు (పేద్ద చెరువు) నిండితేనే దాని పరిధిలో ఉన్న దాదాపు ఎన్నో గ్రామాలను చెరువులు కుంటలు నీరుతో కళకళలాడుతూ ఉంటాయి.

ఎటు చూసినా పచ్చని చెట్లతో కళ. ఆ మధ్యలో ప్రకృతి అందాలు చూపరులను ఇట్టే కట్టిపడేస్తు న్నాయి. అక్కడికి వచ్చిన వారు ప్రకృతి అందాలకు ముగ్ధులవుతున్నారు. చీలం జానకిబాయి నిర్మించిన కట్టడాలను పర్యాటక శాఖ ఆధీనంలో తీసుకుని దాని రూపు రేఖలు మార్చి పురాతన సంపదను కాపాడేలా విధులు మంజూరు చేసి పర్యాటక కేంద్రంగా ప్రకటించాలి. అక్కడ చెరువు 40 అడుగుల ఎత్తు నుండి కిందికి వచ్చే వీటి సవ్వడులు ప్రకృతి రమనీయమైన దృశ్యాలు చూసిన వారెవరైనా పరవశించి పోవాల్సిందే

ఈ చెరువు విస్తీర్ణం సుమారు 75 ఎకరాలు, చెరువు నుండి పారే వాగు సుమారు 18 నుండి 20 కిలోమీటర్ల మేర ఉంటుంది. ఈ చెరువు ద్వారా సిర్నాపల్లి గ్రామం లోని తుంగ కుంట నింపుకొని నలవెల్లి గ్రామ పరిసరాల్లో ఉన్న నాలుగు చెరువులు నింపుతూ, సిర్నాపల్లి మత్తడి, గౌరారం, లింగాపూర్ మీదుగా ఎలరెడ్డి పల్లి, లోలం నుంచి ధర్పల్లి మండలం లోని రామడుగు ప్రాజెక్టుకు ఆధారంగా నిలుస్తోంది. 60 నుండి 70శాతం మేర నీరు శీలం జానకిబాయి చెరువు నుండే వెళ్ళి ప్రాజెక్టులోకి వస్తుంది. చెరువులు, కుంటల్లో నీరు ఉన్నప్పుడు ఎండాకాలంలో తాగునీటికి, సాగుకు ఎలాంటి ఢోకా లేకుండా భుగర్భ జలాలు వృద్ధి చెందుతాయని రైతులు వివరించారు.

ఇందల్వాయి మండలకేంద్రంలోని జాతీయ రహదారి 44 ఉండి సిర్నాపల్లి గ్రామం మూడు కిలోమీటర్ల దూరంలో ఉంది. సంస్థానం పరిధిలో 44 తాలుకాలు, 113 గ్రామాలను ఉండేవి. చెరువులు, బురుజులు కట్టిన ఘనత కూడా ఆమెదే. నేడు కొన్ని గ్రామాల్లో బ్రిడ్జిలు శిథిలాస్థకు చేరుకున్నాయి. వాటిని పట్టించుకున్న నాథుడే లేక నామరూపాలు లేకుండా పోయాయి. సిర్నాపల్లి గ్రామం చుట్టూరా పచ్చటి పంట పొలాలు, అడవి ఉన్నాయి.

ఆమె చేసిన కృషికి గాను ఆమె విగ్రహాన్ని గ్రామంలోని దావిడి వద్ద నెల కొల్పారు. అమె చేసిన కృషి భావితరాలకు దిక్సూచీగా ఉండటానికి చీలం జానకీ బాయి విగ్రహాన్ని తయారు చేయించారు. దీనికి లక్షల్లోనే ఖర్చు చేశారు. ఇందల్ వాయి మండలంలోని ఇందల్ వాయి చెరువు, ప్రాజెక్ట్ రామడుగు చెరువును కూడ చీలం జానకీ బాయి కట్టించినవే. వందల ఏళ్ళు అవుతున్న ఆ చెరువుల కట్టడాలు చెక్కు చెదరకుండా ఉన్నాయి. పురాతన కట్టడాలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఎంతైనా ఉంది. ఇది పర్యాటక ప్రాంతం కావాలని ఇక్కడి ప్రజల చిరకాల కోరిక. దీన్ని సందర్శించ డానికి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు, నాయకులు వస్తున్న పర్యాటకంపై శ్రద్ధ తీసుకోవడం లేదని, వచ్చినప్పుడు పర్యాటక ప్రదేశంగా గుర్తించడానికి కృషి చేస్తామని చెప్పి ఆ తర్వాత మర్చిపోవడం జరుగుతుందని పలువురు అవేదన వ్యక్తం చేశారు. గతేడారి సైతం పర్యాటకులు తరలివచ్చారు.

పర్యాటకమే గ్రామస్తుల చిరకాల కోరిక

సంస్థాన్ సిర్నాపల్లి సర్పంచ్ : తేలు విజయ్ కుమార్



ఇందల్ వాయి మండలంలోని సంస్థాన్ సిర్నాపల్లిని పర్యాటక కేంద్రంగా చేస్తే చూడ ముచ్చటగా ఉన్న ఆనాటి ప్రసిద్ధి గాంచిన కట్టడాల రూపు రేఖలు మారి పర్యాటకులకు ఎంతగానో ఆహ్లాదాన్నిస్తుంది. దేశ, విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు పోకుండానే ఇక్కడనే వారికి ఆకట్టుకునే బురుజులు, గడి, చెరువులు, కుంటలు చూడదగ్గవి ఇంకా కొన్ని ఉన్నాయి. ప్రభుత్వం కూడా దీనిని పర్యాటక కేంద్రంగా గుర్తించాలి. అధికారులు ప్రత్యేక కృషి చేయవల్సిన అవసరం ఉంది. తమ చిరకాల కోరిక కూడా ఇదే. పర్యటక కేంద్రం చేయాలని ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ దృష్టికి కూడా తీసుకుని వస్తాం. డా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మియావకి జిల్లాలోనే ఎక్కడా లేని విధంగా అద్భుతంగా నెలకొల్పాం. మియావకి మంచి సత్ఫలితాలను ఇస్తుంది. దీన్ని కేంద్ర,రాష్ట్ర స్థాయి, జిల్లాస్థాయి అధికారులు సందర్శించారు. వచ్చిన వారందరికీ పర్యాటక ప్రదేశంగా గుర్తించడానికి మీవంతు కృషి చేసే విధంగా చూడాలని వినతి పత్రాలను అందజేస్తునే ఉన్నాం. జానకీ బాయి గడిని లక్షల రూపాయలు ఖర్చుపెట్టి అందంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్ది ఇక్కడ పలు సినిమా చిత్రీకరణలు జరిగాయి. పురాతనమైన కట్టడాలను సంరక్షించుకోవడానికి పంచాయతీ పాలకవర్గం, గ్రామాభివృద్ధి కమిటీ, గ్రామ ప్రజలు, యువజన సంఘాలు, గల్ఫ్‌లో ఉన్న యువకులు సహాయ సహకారాలను అందజేస్తున్నారు.



రోజురోజుకు ప్రాచుర్యం పొందుతుంది

కంచర్ల నవీన్ గౌడ్ :ఉప సర్పంచ్

నిజామాబాద్ జిల్లాలోనే కాదు ..ఇతర జిల్లాల నుండి

పర్యాటకులు వాటర్‌ఫాల్ వీక్షించడానికి వేల సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నారు. సంస్థాన్ సిర్నాపల్లి వాటర్‌ఫాల్ రోజురోజుకూ ప్రాచుర్య పొందుతూనే ఉంది. ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించి ప్రాచీనమైన కట్టడాలను పరిరక్షించడానికి పర్యాటక కేంద్రంగా ప్రకటించి దానికి అవసరమయ్యే నిధులను విడుదల చేసి చెరువు వరకు రోడ్డు నిర్మించే విధంగా చూడాలి. ఆ దిశగా ప్రజాప్రతినిధులు సహకరించాలి.

గ్రామం నుండి చెరువు వరకు రహదారి నిర్మించాలి

ఎంపీటీసి కచ్చకాయల ఆశ్వని శ్రీనివాస్



జాతీయ రహదారి 44 నుండి సంస్థాన్ సిర్నాపల్లి గ్రామం వరకు డబుల్ లైన్ రహదారికి ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నిధులు మంజురు చేసి పనులు పూర్తి చేశారు. చీలం జానకి బాయి చెరువుకు 15 ఏళ్లగా బండ్ల బాటతోనే రైతులు, పర్యాటకులు, యువకులు రాకపోకలు సాగిస్తున్నారు. దాదాపు 3 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణం చేస్తే చెరువు అందాలను తిలకించడానికి వచ్చే పర్యాటకులకు, గ్రామ రైతులకు ఉపయోగంగా ఉంటుంది. వర్షాకాలం కొన్ని నెలలపాటు పర్యాటకుల సంఖ్య వేలల్లో ఉంటుంది. సౌకర్యాలు కల్పించడానికి ప్రత్యేకంగా నిధులను మంజూరు చేయాలి.

ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- ఆదర్శ రైతు చిన్ని కష్ణుడు
- వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన
- కాకతీయ పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవం తులుగా మారి ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమని ఆదర్శ రైతు చిన్ని కష్ణుడు అన్నారు. మండలంలోని చింతలూరు గ్రామానికి చెందిన చిన్ని కష్ణుడు ఆలియాస్ నాగుల గంగారాం చింతలూరుతోపాటు నిజామాబాద్ పట్టణంలోని గూపన్‌పల్లిలో కూడా వ్యవసాయం చేస్తూ అందరికీ ఆదర్శవంతంగా ఉంటున్నారు. నిజామాబాద్‌లోని ప్రగతి నగర్ లో గల కాకతీయ పాఠశాల విద్యార్థులు గూపన్పల్లిలో ఆదివారం ఆదర్శ రైతు చిన్ని కష్ణుడు వ్యవసా య క్షేత్రాన్ని సందర్శించారు. సేంద్రీయ వ్యవసాయం వల్ల కలిగే లాభాలను ఆదర్శ రైతు విద్యార్థులకు వివరించారు. కాకతీయ పాఠశాలలోని మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు సుమారు 300మంది విద్యార్థులు గూపన్‌పల్లిలో గల చిన్నికష్ణుడు వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి సేంద్రియ వ్యవసాయంపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించిన పంటలు గురించి వివరించారు. విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయంపై చిన్ని కష్ణుడు అవగాహన కల్పించారు. వరి వంగడాల రకాల గురించి తెలిపారు. వరి వంగడాలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివలింగం, ఓంకారంపై విద్యార్థులకు చక్కగా తెలిపారు. ఈ సందర్భంగా చీన్ని కష్ణుడు మాట్లాడుతూ..2006లో ప్రకతి వ్యవసా యాన్ని మొదలు పెట్టాననీ తెలిపారు. ఆ తరువాత 2008లో హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో కర్ణాటక వాళ్లు దేశీవాళీ విత్తనాలు, వాటి విశేషాలను చెప్పడంతో అప్పటినుంచి దేశీ వాళీ విత్తనాలతో వరిని సాగుచేయడం మొదలు పెట్టానని పేర్కొన్నారు. ఒకటి, రెండు రకాలతో ప్రారంభమై ప్రకతి. దేశీ విత్తనాల వరి సాగు ఇప్పుడు 'ఇంతింతై వటుడింతై అన్నట్టు 110 రకాలకు చేరిందని తెలిపారు. ఈ క్రమంలో ఇతర రైతులకూ ఈ విత్తనాలను అందిస్తూ భారత దేశాన్ని ఆరోగ్యదేశంగా మారాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టానని పేర్కొన్నారు. అంతేకాకుండా నిజామాబాద్ జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థులు తమ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శిస్తు న్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయంపై క్లుప్తంగా వివరిస్తున్నట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లోని ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయంపై మొగ్గు చూపాలని సూచించారు.



వరిలో ఏర్పాలుచేసిన శివలింగంను తిలకిస్తున్న విద్యార్థులు

అదేవిధంగా సేంద్రియ వ్యవసాయంతో పండించిన పంటల ద్వారా లాభాలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల వార్డెన్లు రాజు,వంశీ,నాయక్, రాహుల్, శ్రీనివాస్, బిమేష్, రామ కష్ణ, మోహన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

c m y k

ఉత్తమ పంచాయతీగా ఎంపిక.. గర్వకారణం

- అన్ని హంగులతో క్రీడాప్రాంగణాలు ఏర్పాటు
- హరితహారం టార్గెట్ పూర్తి
- ఎంపిడిఓ గోపిబాబు



నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ జిల్లాలో డిచ్‌పల్లి మండలంలోని బీబీపూర్ గ్రామపంచాయతీ ఉత్తమ గ్రామపంచాయతీగా రావడం గర్వకారణమని ఎంపీడీవో టీవీఎస్ గోపిబాబు అన్నారు. ఆదివారం నవతెలంగాణతో మాట్లాడుతూ.. మండలంలోని 34 గ్రామపంచాయతీల్లో క్రీడా ప్రాంగణాలను అన్ని హంగులతో నెలకొల్పామని పేర్కొన్నారు. హరితహారంలో భాగంగా మండలానికి లక్షా 87 వేల టార్గెట్ ఉండగా దానిని పుల్‌ఫిల్‌గా పూర్తిచేయడం జరిగిందని అన్నారు. ఇదే కాకుండా అన్ని గ్రామాల్లో రహదారుల కానుకొని ఇరువైపులా పచ్చని చెట్లు ఉండే విధంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా పంచాయతీ కార్యదర్శులతో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ పలు సూచనలు అందజేస్తూ అభివృద్ధిలో ముందుంచడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.

మన ఊరు మన బడిలో మండలంలో 17పాఠశాలలు ఎంపికయ్యాయని దానిలో ఆధునిక సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. ఇంకా ఏమైనా అవసరాల మేరకు పూర్తిస్థాయిలో నెరవేర్చడానికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయడం, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకునే విధంగా చూస్తున్నామని సూచించారు. మండలంలోని గ్రామాల్లో ఎలాంటి సమస్య వచ్చిన వెంటనే పరిష్కరించడానికి అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి కృషి చేస్తున్నామని తెలిపారు. ఉపాధి హామీలో భాగంగా అడిగిన వారందరికీ పనులను కల్పించడంకోసం ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ దిశా నిర్దేశం చేస్తున్నారని చెప్పారు. ఎవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా ఎండిపోయిన చోట తిరిగి మొక్కలను నాటించి పచ్చటి మండలంగా తీర్చిదిద్దడానికి అందరి సహాయ సహకారాలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజల అవసరాల మేరకు అందుబాటులో ఉంటూ గ్రామాల్లో సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పరిష్కరిస్తూ ఉన్నామని గోపి బాబు వివరించారు. రాబోవు రోజుల్లో జిల్లా స్థాయిలోనే కాకుండా జాతీయస్థాయిలో మండలంలోని గామ పంచాయతీలు అవార్డులు పొందే విధంగా అందరి సహాయ సహకారాలతో అభివృద్ధి చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

ఆహ్లాదపరుస్తున్న చిల్డ్రన్ పార్క్

- రూ.80లక్షలతో చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు
- ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రజలు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



నాలుగు సంవత్సరాలు కాలంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్, మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి చెందింది.

చిల్డ్రన్ పార్క్..

ఎల్లారెడ్డి ప్రజల చిరకాల కోరికైనా చిల్డ్రన్ పార్క్ ప్రారభించటంతో ప్రజలు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆటలు ఎంతో ముఖ్యమైనవి ఇప్పుడున్న పరిస్థితుల్లో కాన్వెంట్ స్కూల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు క్రీడలకు దూరంగా ఉంటున్నారు. దీంతో వారు. చిన్ననాటి ఆనందాన్ని పొందలేకపోతున్నారు. చిన్నపిల్లలతోపాటు పెద్దవాళ్లు కూడా మానసిక ప్రశాంతతతో పాటు ఉదయం పూట వాకింగ్ చేయడం వల్ల ఆరోగ్యం బాగుంటుంది. నూతనంగా ఎల్లారెడ్డి పట్టణంలో మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు చేతుల మీదుగా ప్రారంభించడంతో ఎల్లారెడ్డి ప్రజలు, చిన్నారులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉదయం పూట సాయంత్రం పిల్లలు పెద్దవాళ్లు ఆనందంగా చిల్డ్రన్స్ పార్క్‌లో ఆటలాడుతున్నారు. ఈ పార్క్‌లో ఉన్న ఆట వస్తువులు పిల్లల్ని ఎంతో ఆనందానికి గురిచేస్తున్నాయి. సుమారు 80 లక్షల వ్యయంతో ఈ చిల్డ్రన్ పార్కును నిర్మించారు. చిల్డ్రన్ పార్క్ నిర్మించడంతో ఎమ్మెల్యే జాజాల సురేందర్‌ను. మున్సిపల్ చైర్మన్ కురుమల సత్యనారాయణకు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

ఎమ్మెల్యే చొరవతో పార్కు ఏర్పాటు

మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ..



స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్ చొరవతో మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు చిల్డ్రన్స్ పార్క్ మంజూరు చేయవలసిందిగా కోరడంతో ఎల్లారెడ్డిలో పట్టణ కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ వెనకాల 80 లక్షల నిధులతో సర్వాంగ సుందరంగా పిల్లలకు పెద్దలకు అనుకూలంగా చిల్డ్రన్ పార్కును నిర్మించడం జరిగింది. అదేవిధంగా ఎల్లారెడ్డిలో సెంట్రల్ లైటింగ్, వంద పడకల ఆసుపత్రి, నూతన బస్టాండ్ డయాలసిస్ సెంటర్ వంటివి తెచ్చిన ఘనత ఎమ్మెల్యే జాజాల సురేందర్‌ది. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చేస్తాం.





ఆహ్లాదంగా పల్లె ప్రకృతి వనాలు

- 38 గ్రామాల్లో ఏర్పాటు

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో గ్రామీణ ప్రాంత ప్రజలకు పచ్చని వాతావరణంలో ఆహ్లాదకరమైన విశ్రాంతిని కల్పించేందుకు ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతివనాలు సత్ఫలితాలనిస్తున్నాయి. బోధన్ మండలంలోని 38 గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలు పచ్చని మొక్కలతో ఆహ్లాధపరుస్తున్నాయి. బోధన్ మండలం నాగనపల్లి గ్రామంలో గల పల్లె ప్రకృతి వనం అంతరాష్ట్ర రహదారి పక్కన ఉండడంతో పూల మొక్కలు, పలు రకాల చెట్లు పెరిగి పచ్చగా కనపడుతుండడంతో ప్రయాణికులకు కనువిందు చేస్తున్నాయి. అలాగే పాత సాలంపాడ్ గ్రామంలో చెరువు కట్ట సమీపంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం సుందరంగా ముస్తాబయింది. పల్లె ప్రగతి వనంలో తిరగడానికి ప్రత్యేక పాదచారుల బాట ఏర్పాటు చేసి ఇరువైపుల పూల మొక్కలు నాటడంతో అద్భుతంగా కనిపిస్తుంది. అలాగే పెగడపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనంలో పూల మొక్కలతో పాటు, జామకాయ చెట్లు పెంచడంతో అవి ఏపుగా పెరిగి అడవిని తలపిస్తున్నాయి. జామకాయలు కాయడంతో అవి గ్రామస్తులకు ఉపయోగకరంగా మారాయి. మావంది ఖుర్దు గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనంలో నీడనిచ్చే చెట్లు నాటడంతో అవి దట్టంగా పెరిగి పల్లె ప్రగతి వనం అంతా చల్లని నీడ సంతరించుకుంది .ఇలా బోధన్ మండలంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాల పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

నిర్వహణ మరిచిన గ్రామ పంచాయతీలు..

బోధన్ మండలంలోని పలు గ్రామాలలో గల పల్లె ప్రకృతి వనాల నిర్వహణ చేపట్టవలసిన గ్రామ పంచాయతీల పాలకులు వాటిని పట్టించుకోకపోవడంతో వాటిలో పిచ్చి గడ్డి పెరగి కొంత ఇబ్బందిగా మారిందని ఆయా గ్రామస్తులు పేర్కొన్నారు. సాలూర మండల కేంద్రంలో గల పల్లె ప్రకృతి వనంలో చెట్ల ఆకులు రాలిపోయి అపరిశుభ్రంగా మారిందని, వాటిని శుభ్రం చేసి గ్రామస్తులకు సేద తీరేల చేయాలని పలువురు కోరుతున్నారు అలాగే సాలంపాడ్ క్యాంప్ గ్రామంలో గల పల్లె ప్రకృతి వనంలో పూల మొక్కలు ఎక్కువగా పెరిగి అందంగా కనబడుతున్న పిచ్చి గడ్డితో కళావిహీనంగా మారింది. ఇలా మండలంలోని పలు గ్రామాలలో పల్లె ప్రకృతి వనాల నిర్వహణ సక్రమంగా లేక పిచ్చి గడ్డి మొలసి కళావిహీనంగా మారాయని వాటిని పరిశుభ్రం చేసి అందంగా ముస్తాబు చేస్తే గ్రామస్తులకు సేద తీరడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. ఏదేమైనా పల్లె ప్రకృతివనాలు పచ్చని చెట్లతో కళకళలాడుతున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు



నేడు మెగా జాబ్‌మేళా

- జిల్లా నిరుద్యోగ యవత సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సిరికొండ

నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగులందరికి శుభవార్త. మరోసారి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మరియు టీఎస్ ఆర్టీసీ చెర్మన్,రురల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జిల్లా యువ నాయకులు, ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు నిజామాబాద్ రూరల్ భారత జాగృతి కన్వీనర్ మల్లెల సాయి చరణ్ తెలిపారు. ఈ నెల 29న మంగళ వారం సమయం ఉదయం 9 నుంచి నిజామాబాద్ పట్టణంలోని భుమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో నిర్వహిస్తున్నారని తెలిపారు. నిజామాబాద్ రూరల్ నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, భారత జాగృతి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని, అలాగే నిరుద్యోగ యువతి, యువకులకు సమాచారం అందించి పెద్ద ఎత్తున హాజరయ్యేలా చూడాలని అన్నారు. కార్యక్రమంలో రూరల్ యూత్ కో కన్వీనర్ విక్కి, మండల కన్వీనర్ జయనంద్, కో కన్వీనర్ నరేష్, రమేష్, నరేష్, దాస్, బద్రి, రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

ఒకవైపు విద్యాబోధన.. మరోవైపు కళా ప్రదర్శన

అందరి సహకారంతో ముందుకు

అందరి సహకారంతో పాఠశాలను ముందుకు నడిపిస్తున్నాం. పాఠశాల తరపున మంచి ఫలితాలు సాధించి తీరుతాం. పాఠశాలలో ఉంటే పిల్లలతో కలిసి ఉంటే ఎంతో ఆనందంగా ఉంటుంది.

– దామోదర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు

- **ఆదర్శంగా నిలుస్తున్న ప్రధానోపాధ్యాయుడు**
- **పలువురి చేత ప్రశంసలు**



సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థులతో కలిసి హరిదాసు వేషాధారణలో..



రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సన్మానం అందుకుంటూ..

నవతెలంగాణ-లింగంపేట్

పాఠశాలలోని విద్యార్థులకు విద్యాబోధన బోధిస్తూ మరోవైపు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సాంప్రదాయ సంస్కృతి పద్ధతిలో కళా ప్రదర్శన ద్వారా విద్యను బోధిస్తూ పలువురి చేత ప్రశంస పత్రాలు అందుకున్నారు. గ్రామీణ నేపథ్యంలో విద్యార్థిని విద్యార్థులకు వేషధారణ ద్వారా తెలంగాణ యాస, భాష, సంస్కతిని చాటి చెప్పడానికి ప్రధానోపాధ్యాయులు ఏకంగా పండగలో సందర్భంగా వేషధారణ వేసి విద్యార్థులకు బోధించడంతో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజా ప్రతినిధులు ప్రధానోపాధ్యాయుని పనితీరును ప్రశంసిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం ఎర్రముక్కాం గ్రామానికి చెందిన దామోదర రావు ప్రస్తుతం కామారెడ్డి జిల్లాలోని లింగంపేట్ మండలంలో సజ్జనపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆ ప్రధానోపాధ్యాయుడి బోధన తీరు విద్యార్థులను ఆకట్టుకుంది. అంతే కాకుండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒకరోజు రాకపోతే ప్రధానోపాధ్యాయుల రాక కోసం విద్యార్థులు ఎదురుచూస్తారు. ప్రధానోపాధ్యాయులు రాగానే విద్యార్థుల్లో ఎనలేని ఆనందం చోటు చేసుకుంటుంది.

ప్రస్తుత పాఠశాలలో 7 సంవత్సరాలకు పైగా విధులు నిర్వర్తిస్తున్నారు. మొదటి అపాయింట్మెట్ శాబ్దిపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యబోధన చేపట్టి.. అక్కడ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు మన్ననలు పొందాడు. అనంతరం లింగంపేట్ మండలంలోని సజ్జన్‌పల్లికి బదిలీపై వచ్చారు. ఇతనికి ఉపాధ్యాయ వత్తి అంటే ఎంతో ప్రీతి. అందుకే ఇంజనీరింగ్ విద్యను కూడా కాదనుకొని ఉపాధ్యాయ వత్తి వైపు అడుగులు వేశారు. శ్రీ చైతన్య, నారాయణ వంటి కార్పొరేట్ విద్యాసంస్థలలో సీనియర్ గణిత అధ్యాపకునిగా విధులు నిర్వర్తిస్తూ ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయ ఎంపిక పరీక్షలో ఓపెన్ కేటగిరిలో అర్హత సాధించి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నాడు.

ఉపాధ్యాయుడుగా పిల్లల మనోభావాలకు అనుగుణంగా వారి మానసిక స్థితిని అర్థం చేసుకొని పాఠాలను బోధించేవారు. ఎప్పుడూ మూస పద్ధతిలో కాకుండా విభిన్న పద్ధతుల్లో ఆడుతూ, పాడుతూ పాఠాలను బోధించేవారు. మన సంస్కతి సాంప్రదాయాలు పిల్లలకు అవగాహన పరిచేందుకు తాను అనేక వేషధారణలు ధరించి ఉత్సాహ పరుస్తున్నారు. పోతరాజు, హరిదాసు, పంతులు వంటి వేషధారణలు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎంతో గుర్తింపునిచ్చాయి. పాఠశాలలో వినూత్న కార్యక్రమాలు నిర్వహించి తనదైన శైలిలో బోధనాభ్యసన కార్యక్రమాన్ని ముందుకు నడిపిస్తున్నారు. 2020లో అప్పటి ప్రధానోపాధ్యాయుడు ఉద్యోగ విరమణతో పై అధికారుల అనుమతితో ప్రధానోపాధ్యాయుడుగా బాధ్యతలు స్వీకరించారు.

కార్పొరేట్ స్థాయిలో పాఠశాల ఆధునీకరణ..

దాతల సహకారంతో పాఠశాలకు రంగులు అద్ది కార్పొరేట్ స్థాయిలో ఆకర్షణీయంగా మార్చారు. విద్యార్థులను విద్య పట్ల ఆకర్షితులను చేయడానికి ఎన్నో అద్భుత కార్యక్రమాలు చేపట్టారు. తద్వారా విద్యార్థులు ఉత్తమ క్రమశిక్షణ విలువలను కలిగి, ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలనే ఉద్దేశ్యంతో క్రీడలు వంటి సహపాఠ్య కార్యక్రమాలలో కూడా తర్ఫీదునిస్తున్నారు. పాఠశాల విద్యార్థులు క్రీడల్లో రాష్ట్ర స్థాయిలో కూడా ఎంపికయ్యారు. 2021లో విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్ట్‌కు ఇన్‌స్పైర్ అవార్డ్ వరించింది. ప్రతి సంవత్సరం విజ్ఞాన యాత్ర పేరిట విద్యార్థులను తీసుకెళ్ళి వారిలో జ్ఞానం వికసించేలా తోడ్పడుతున్నారు. పాఠశాలలో మహనుభావుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థులలో ప్రేరణను పెంపొందిస్తున్నారు. పాఠశాలలో 1 నుంచి 8 తరగతులున్నాయి. సుమారుగా 170 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. బోధించే ఉపాధ్యాయులు 5గురే ఉన్నప్పటికీ శాయశక్తులా శ్రమిస్తూ ఏ అంశాన్ని నిర్లక్ష్యం చేయకుండా బోధిస్తున్నారు. విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు ఉంటే ఇంకా చక్కని ఫలితాలు ఆశించవచ్చని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



బోనాల పండుగలో పోతరాజే వేషంలో..

పలువురు చేత ప్రశంసలు..

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి నిర్వహిస్తున్న హరిత హారాన్ని విజయవంతంగా నిర్వహించి పాఠశాలను పచ్చదనంతో నింపేశారు. దామోదర్ కషిని గుర్తించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కామారెడ్డి ఆధ్వర్యంలో ఈ ఏడాది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంతో సత్కరించారు. మండల విద్యాశాఖ సైతం ఆయన కషిని గుర్తించి మండల ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంతో సత్కరించారు. విద్యార్థులను ఎంతో అభివద్ధి పథంలో నడిపించాలని నిరంతరం అలుపెరగని బాటసారిలా ముందుకు పయనం సాగిస్తున్నారు.

దళితబంధుతో ఆర్థిక పురోగతి




తాడెం సురేష్, ఇస్తారి

నవతెలంగాణ-ఎడపల్లి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభివద్ధి కొరకు దళితబంధు పథకాన్ని అమలుచేసి అనేకమందిని ఆదుకున్నారు. ఆ పథకానికి ఎంపికైన లబ్ధిదారులు తమకు నచ్చిన వ్యాపారాన్ని ఎంచుకుని ఆర్థికంగా బలోపేతమవుతున్నారు.

ఎడపల్లి మండలం పోచారం గ్రామానికి చెందిన తాడెం సురేష్ సెంట్రింగ్‌ను ఎంపిక చేసుకున్నారు. సంవత్సరం నుంచి ఆయన అటు సెంట్రింగ్ పనులు చేస్తూ.. జానకంపేట్‌లో ఏర్పాటు చేసిన హోటళ్లను నడుపుతూ నలుగురికి జీవనోపాధి కల్పిస్తున్నారు. దళిత బంధులో భాగంగా ఎంపికైన సురేష్‌కు రూ. 10 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. దళిత బంధు పథకాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా బలోపే తమవుతున్నారు. బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే షకీల్, ఎమ్మెల్సీ కవిత కషి సహకా రంతో తమ కుటుంబం కొంతమేరకు బాగుపడిందని సురేష్ ఈ సందర్భంగా వివరించారు.

అలాగే ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామానికి చెందిన తాడెం ఇస్తారి నిరుపేద కుటుంబానికి చెందిన వాడు. ఇతడు దళిత బందులో ఎంపికయ్యారు. వచ్చిన యూనిట్‌తో టెంట్ హౌస్ వ్యాపారాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం ఇస్తారి పెళ్లిల సమయంలో గ్రామగ్రామాన టెంట్లు వేసి వచ్చిన డబ్బులతో ఆర్థికంగా బలోపేతమవుతున్నాడు. రెంజల్ మండలం దూపల్లిలో ఒక టెంట్‌హౌస్‌ను ఏర్పాటు చేశారు. మరొక టెంట్ హౌస్‌ను తన సొంత గ్రామమైన పోచారం గ్రామంలో నెలకొల్పారు. ఈ సందర్భంగా ఈయన సైతం బోధన్ ఎమ్మెల్యే షకీల్‌కు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని చెబుతున్నాడు.



శాంతి భద్రతలకు ప్రజలు సహకరించాలి

- **ఎడపల్లి ఎస్సై భూపెల్లి విక్రమ్**



నవతెలంగాణ-ఎడపల్లి

ప్రస్తుత సమాజంలో యువత శాంతి భద్రతలకు పూర్తి సహకారాన్ని పోలీసులకు అందించాలని ఎడపల్లి ఎస్సై భూపెల్లి విక్రమ్ అన్నారు. ఆదివారం ఆయన నవతెలంగాణతో ముచ్చటించారు. సమాజంలో ప్రజలందరూ సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని ఆయన అన్నారు. గతంలో పోలీసులు అంటే గ్రామీణ ప్రాంత ప్రజలకు భయం ఉండేదని గుర్తు చేశారు. కాగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ ఉన్నతాధికారులు ఫ్రెండ్లీ పోలీస్ కార్యక్రమాన్ని అమలు చేసి నాయకులకు ప్రజలకు స్నేహపూర్వకంగా ఉండే విధంగా అమలు చేసినట్టు వివరించారు. పోలీస్ కళాజాత కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తూ మూఢనమ్మకాలను దూరం చేయడానికి ఎంతో పని చేసిందని ఆయన అన్నారు. గతంలో దొంగతనాలు జరిగేవని, కాగా పోలీస్ అధికారులు, సిబ్బంది పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహించడంతో దొంగతనాల నివారణ తగ్గిందని వివరించారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా మహిళలు, యువతులు పట్ల రహదా రుల వెంట రాకపోకలు జరుగుతుండగా ఎవరైనా పోకిరీలు ఆడవారిని సతాయిస్తే ఇబ్బందుల గురిచేస్తే వారిపై పోలీస్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. యువత మట్కా, జూదం, గుట్కా, మద్యపాన నిషేధానికి దూరంగా ఉండాలని ఆయన అన్నా రు. పోలీస్ అధికారులతో పాటు సిబ్బంది, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, ఏది ఏమైనప్పటికీ పోలీసులు విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తున్నారని వివరించారు.

c m y k

సమాజ చైతన్య శీలి..

కాట్రగడ్డ భారతి..

- సాహిత్యరంగరంలోనూ ప్రతిభాశీలి
- అవయవదానంపై విస్తత ప్రచారం
- ఎన్నో అవార్డులు, సత్కారాలు


పురస్కారం అందుకుంటున్న కాట్రగడ్డ భారతి

నవతెలంగాణ-బోధన్

సమాజాన్ని చైతన్యం చేయడమే ఆమే ధ్యేయం. అందుకోసం అందుబాటులో అన్నీ అవకాశాలను వినియోగించుకుంటారు. ప్రభుత్వ ఉపాధ్యాయినిగా, శరీర అవయవ దాన సంస్థ నిర్వాహకురాలిగా, రచయితగా కొనసాగుతూనే సమాజాన్ని జాగతం చేసేందుకు అలుపెరగని కషి చేస్తున్నారు. కాట్రగడ్డ భారతి.

ఎంఏ తెలుగు, ఇంగ్లీషు చదివి బీఈడీ పూర్తిచేసి బోధన్ మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఆమె సమాజం మార్పుకోసం నిరంతరం కషి చేస్తున్నారు. తన విరామ సమయాన్ని, సెలవు రోజులను సేవా కార్యక్రమాలకే వినియోగిస్తున్నారు. శరీర, అవయవదాన సంస్థ నిర్వాహకురాలిగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అవయవ దానంపై విస్తత ప్రచారం చేస్తున్నారు. సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ కార్యనిర్వాహకురాలిగా వ్యవహరిస్తున్నారు.

సాహిత్యరంగంలో ప్రతిభాశీలీ..

దేహదాన ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న, బహుముఖ ప్రజ్ఞాశాలిగా రాణిస్తున్న కాట్రగడ్డ భారతి రచయితగా సైతం రాణిస్తున్నారు. కాట్రగడ్డ భారతికి తెలుగు భాషపై మంచి పట్టుంది. ఆమె రచనల్లో కొన్ని సాహిత్య పుస్తకాలు అచ్చయ్యాయి. ఇంకొన్ని ముద్రణకు సిద్ధంగా ఉన్నాయి. కనుల కొలను కవితా సంపుటి, ఇది మొట్టమొదటిది. పతిస్మతి కవితా సంకలనం' అచ్చయ్యాయి. ఈ రెండు పుస్తకాలకు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ మంచి ఆదరణ లభించింది. సగటు మనిషి కష్టాలను ఇతివత్తంగా కనుల కొలను, సామాజిక రుగ్మతపై యుద్ధం ప్రకటిస్తూ ఇది మొట్టమొదటి పతిస్మతి జీవితానంద సంకలనం బాగా ప్రచారం పొందాయి.

అదేవిధంగా శరీర అవయదానం ప్రాధాన్యతకు అద్దంపట్టేలా ఆమె రాసిన వెన్నెల సషాలు బహుళ ప్రజాదరణ పొందాయి. అంతేకాక అనేక సాహితీ కార్యక్రమాలకు వ్యాఖ్యతగా వ్యవహరించారు. పిల్లల కోసం అభిలాష కలిగించే బాల సాహిత్యం, అనేక దిన, వార, పక్ష, మాసపత్రికలకు ఆలోచింపజేసే ఏకవాక్య కవితలు, కథలు, కవితలు రాశారు. అవన్నీ అచ్చయ్యాయి. అవగాహన సదస్సులు నిర్వహించారు. తనలోని సాహిత్య పటిమను వినియోగించి ఆకాశవాణి హైదరాబాద్, విశాఖపట్నం కేంద్రాల ద్వారా అనేక కవితలు, కథానికలు వినిపించారు. వివిధ టీవీ ఛానళ్ల ద్వారా దేహదానం, అవయవదానంపై ప్రసంగాలు చేశారు. ఆమె రాసిన సన్మాన సత్రాలు పలువురు ఉద్యోగవిరమణ చేసిన వ్యక్తులు, గొప్ప పనులు చేసి సన్మానం పొందిన వారి ఇళ్లల్లోని దర్శనమిస్తున్నాయి. ఇలా ఆమె మందకు పైగా పత్రాలు రాశారు.

అవయవదానంపై ఎన్నో సదస్సులు..

అవయవదానంపై ఆమె రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో ఎన్నో అవగాహన సదస్సులు నిర్వహించారు. శరీర అవయవ దానంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేలా కషి చేశారు. మరణానంతరం దేహం ఎలా ఎందరికీ ఉపయో గపడుతుందో వివరిస్తూ సదస్సుల్లో ఉపన్యసించారు. వైద్య విజ్ఞానానికి పార్థీవదేహం ఎలా ప్రయోగశాలగా ఉపకరిస్తుందో వంటి అంశాలను తెలియ జేయడమే కాకుండా వందలాది మందిని దేహదాన ఉద్యమంలో సభ్యులుగా చేర్పించారు. హైదరాబాద్ మర్రి చెన్నారెడ్డి శిక్షణ సంస్థలో విశాఖలోను ఇలాంటి ప్రసంగాలు చేశారు. మేముసైతం ఫౌండేషన్ సభ్యురాలిగా ఈ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లారు.

ఇటీవల అంతర్వేదిలో 20 గంటల 30 నిమిషాల 30 సెకన్లపాటు జరిగిన ప్రపంచ కవితోత్సవంలో పాల్గొని తన కవితలు వినిపించి తెలుగు బుక్ రికార్డ్, ఆంధ్రప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డ్, భారత బుక్ ఆఫ్ రికార్డ్‌లో స్థానం సాధించారు. తనలో శక్తి సామర్థ్యాలు ఉన్నంతవరకు సమాజ మార్పు కోసం పని చేస్తానని, రచనా ప్రస్థానాన్ని కొనసాగిస్తామని దేహదాన, అవయవ దాన ఉద్యమాన్ని నడిపిస్తానని భారతి పేర్కొన్నారు.

ఎన్నో పురస్కారాలు..

సామాజిక కార్యకర్తగా, రచయిత్రిగా కాట్రగడ్డ భారతి పలు వేదకలపై సన్మానాలు, సత్కారాలు అందుకున్నారు. రెండేళ్ల కిందట ఉగాది సందర్భంగా ప్రత్యేక పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్త మాడుగుల నాగఫణిశర్మ చేతుల మీదుగా అందుకున్నారు. అదే వేదికపై ఆమెను ఘనంగా సన్మానించారు. గత ఏడాది హైదరాబాద్‌లో జరిగిన ప్రముఖ సాహితీవేత్త ఇందూరు శత జయంతి ఉత్సవాల్లో భారతి పాల్గొని డాక్టర్ సి.నారాయణరెడ్డి చేతుల మీదుగా సత్కారం పొందారు. నిజామాబాద్ బావన సాహితీ సంస్థచే భాషాప్రవీణ అవార్డు, సత్కారం పొందారు. జాతీయ శరీర అవయవదాన సంస్థ, సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ నుంచి సంస్థ చైర్‌పర్సన్ గూడురు గీతామహలక్ష్మి చేతుల మీదుగా సన్మానం అందుకున్నారు. హైదరాబాద్ ప్రాడ్ సంస్థ భారతి చేసిన సేవలకుగాను విశిష్ట తరుణిసేవా పురస్కారంతో సత్కరించింది. అదేవిధంగా లయన్స్ క్లబ్ నిర్వాహకులు ఉత్తమ ఉపాధ్యాయురాలిగా సన్మానించింది. అలా పలు సాహితీ సంస్థల నుంచి సన్మానాలు, సత్కారాలను ఆమె అందుకున్నారు.

అభివృద్ధి పథంలో.. పెద్దకొడప్‌గల్

- ప్రజాప్రతినిధుల కృషితో నూతన శోభ
- ఆహ్లాదకరంగా రోడ్లకు ఇరువైపులా చెట్లు



నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

పెద్దకొడప్‌గల్ మండల కేంద్రం అభివద్ధి పథంలో దూసుకుపోతోంది. గ్రామ పంచాయతీ పాలకవర్గం, అధికారుల సమన్వయంతో పాటు ఎంపీపీ ప్రతాపరెడ్డి, ఎమ్మెల్యే హనుమంత్ షిండే సహకారంతో నూతన శోభ సంతరించుకుంటోంది. గతంలో అభివద్ధికి ఆమడ దూరంగా ఉండగా రెండు మూడు సంవత్సరాల నుంచి ప్రతాప్‌రెడ్డి ఎంపీపీ బాధ్యతలు చేపట్టి.. నిరంతర కషి చేస్తున్న ఫలితంగానే పల్లె పరిఢవిల్లుతోంది. ప్రగతి పరవళ్లు తొక్కుతోంది. అనతికాలంలోనే ఎక్కువ అభివద్ధి చెందిన పల్లెగా ప్రఖ్యాతి గాంచిన పెద్దకొడప్‌గల్‌పై నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.

పల్లె ప్రగతిలో శ్మశానవాటిక, కంపోస్ట్ షెడ్, పల్లె ప్రకతి వనం నిర్మాణంతోపాటు డంపింగ్ యార్డు ఏర్పాటు చేశారు. గ్రామ రహదారికి ఇరువైపులా అహ్లాదం పంచేలా మొక్కలు నాటడంతోపాటు సీసీ రోడ్లు నిర్మించారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నారు.

పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంగా ఏర్పడిన నుంచి వేరే మండలాలతో అభివృద్ధిలో పోటీ పడుతూ ముందంజలో నిలుస్తోంది. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు జోరందుకున్నాయి. పల్లె ప్రగతిలో నిర్వహించాల్సిన పనులను సకాలంలో పూర్తి చేశారు. ఎంపీపీ చొరవతో గ్రామంలో అనతికాలంలోనే అభివద్ధి పనులను ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యతా ప్రమాణాలతో చేపట్టారు. అభివద్ధి పనుల నిర్వహణలో ప్రణాళికాయుంగా ముందుకు సాగుతూ ఎంపీపీ తనదైన శైలిలో ముందుకు నడిపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు గ్రామీణ ప్రాంతాలకు ప్రత్యేక నిధులను కేటాయించడంతో పల్లె ప్రగతి పనులకు భారీగా నిధులను కేటాయించడంతో గ్రామంలో అభివృద్ధి పనులు పూర్తి చేశారు. మరిన్ని నిధులను తీసుకొచ్చి గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో నిలిపేందుకు ఎంపీపీ, సర్పంచ్ అవిశ్రాం తంగా పాటుపడుతున్నారు.

ఆహ్లాదకరం.. పల్లె ప్రకతి వనం

గ్రామ శివారులో పల్లె ప్రకతి వనాన్ని ఏర్పాటు చేసి అందులో అన్ని రకాల మొక్కలను నాటారు. ప్రభుత్వ నిర్దేశించినవే కాకుండా ఇతర రకాల మొక్కల పెంపకాన్ని కూడా చేపట్టారు. ప్రకతికి ఊతమిచ్చే, ప్రజారోగ్యానికి బాటలు వేసే మొక్కలను సైతం నాటడం ప్రత్యేకతగా చెప్పవచ్చు.

శ్మశానవాటిక, కంపోస్ట్ షెడ్ నిర్మాణం పూర్తి..

గ్రామ పంచాయతీలో శ్మశానవాటిక, కంపోస్ట్ షెడ్ నిర్మాణ పనులు పూర్తి చేశారు. కంపోస్ట్ ఎరువు తయారీకి చర్యలు తీసుకుంటున్నారు. కంపోస్ట్ షెడ్‌లో వివిధ రకాల వ్యర్థాలను వేరు చేసే దిశగా ఎనలేని చొరవ తీసుకుంటున్నారు.

పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యత..

గ్రామంలో పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించేలా అవగాహన కల్పించి చైతన్యవంతం చేశారు. మురుగునీటి కాల్వలు సరిగా లేక దోమలు ప్రబలిన పరిస్థితి గతంలో ఉండగా ప్రస్తుతం సర్పంచ్, ఎంపీపీ చొరవతో పల్లె ప్రగతి ద్వారా పారిశుధ్య పనులు చేపట్టారు. ప్రతి రోజూ గ్రామంలోని చెత్తను గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా తడి, పొడిగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. దీంతో గ్రామ పరిసరాలు శుభ్రతకు కేరాఫ్‌గా నిలుస్తున్నాయి.

రోడ్డుకు ఇరువైపులా చెట్లు..



పల్లె ప్రగతిలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి వాటిని సంరక్షించే దిశగా ప్రణాళి కాయుతంగా కార్యాచరణ చేపట్టారు. దీంతో గ్రామానికి వెళ్లే దారిలో ఆహ్లాదాన్ని అందిస్తున్నాయి. రహదారి పచ్చదనానికి అద్దం పడుతోంది. గ్రామ పంచాయతీ పరిధిలో పల్లె ప్రగతి అభివృద్ధి పనులు ఒకే దగ్గర పూర్తి చేయడం పల్లెకు మరింత అందాన్ని చేకూర్చిందని చెప్పక తప్పదు. శ్మశానవాటిక, డంపింగ్ యార్డు ఏర్పాటు, కంపోస్ట్ షెడ్ నిర్మాణం, పల్లె ప్రకృతి వనం, తదితర పనులు నిర్వహించారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- డీఆర్డీఏ పీడీ చందర్ నాయక్

నవతెలంగాణ-ముప్కాల్

రుణాలను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీఏ పీడీ చందర్ నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గాంధీచౌక్ వద్ద సూక్ష్మ రుణాల కింద చిరుధాన్యాల వ్యాపార దుకాణాన్ని చందర్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఋణదాతలు స్వయం ఉపాధి పొందుతూ రుణాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కాళికా మహిళా సంఘం సభ్యురాలైన సుల్తానా బ్యాంక్ లోన్ ద్వారా రూ.1లక్ష 50 వేల రూపాయలను రుణం పొందినట్లు తెలిపారు. అనంతరం రుణంపొందిన కుటుంబ సభ్యులు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, ఏపీఎం ప్రసాద్ రావ్, సీసీ ప్రణీత, సీఏలు అరుణ, భాగ్య, రాధిక, కావ్య తదితరులు పాల్గొన్నారు.



వ్యాపార దుకాణాన్ని ప్రారంభిస్తున్న డీఆర్డీఏ పీడీ

పంటల నమోదును పూర్తి చేయాలి

- ఏఈఓలను ఆదేశించిన మండల వ్యవసాయ అధికారి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-బాల్కొండ

వానాకాలం 2023 కు సంబంధించి పంటల నమోదును ఏఈవోలు తమ క్లస్టర్ పరిధిలోని గ్రామాలలో ఈనెల 31వ తేదీ లోపు పూర్తి చేయాలని మండల వ్యవసాయ అధికారి మహేందర్ రెడ్డి ఆదేశించారు. మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం పంటలను పరిశీలించి మాట్లాడుతూ వానాకాలానికి సంబంధించి వరి, మొక్కజొన్న, సోయాబీన్, పసుపు ఇతర పంటలను గ్రామం, రైతు, పంట, సర్వే నంబర్ల వారీగా పంటల వివరాలను పూర్తిగా నమోదు చేయాలని ఆదేశించారు. ఖచ్చితమైన పంటల నమోదు చేయడం వలన ఆయా పంటల విస్తీర్ణం, దిగుబడులు అంచనా వేయనున్నట్లు తెలిపారు. తద్వారా మార్కెటింగ్ ప్రణాళికలను ప్రభుత్వం తయారు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ నిహారిక, ఉపసర్పంచ్ న్యవానంది రాజేందర్, నరేష్, రైతులు పాల్గొన్నారు.



పంటలను పరిశీలిస్తున్న అధికారి

నేడు మండల సర్వసభ్య సమావేశం

- ఎంపీడీవో రవి ఈశ్వర్‌గౌడ్

నవతెలంగాణ-మద్నూర్

ఈ నెల 29న మద్నూర్ మండలం సర్వసభ్య సమావేశాన్ని ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు వాగ్మారే లక్ష్మీబాయి అధ్యక్షతన నిర్వహించనున్నట్టు ఎంపీడీవో రవీశ్వర్‌గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వసభ్య సమావేశానికి జుక్కల్ ఎమ్మెల్యే హనుమంత్‌షిండే ముఖ్య అతిథిగా హాజరయ్యే అవకాశం ఉందని అధికారులు అంతా తమ తమ నివేదికలతో సకాలంలో హాజరు కావాలని కోరారు.

స్పాట్ అడ్మిషన్స్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.రాధిక

నవతెలంగాణ-సదాశివనగర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (మర్రుల్) కామారెడ్డి యందు ఖాళీగా ఉన్న స్పాట్ అడ్మిషన్స్ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.రాధిక, అడ్మిషన్స్ కో ఆర్డినేటర్ ఏ. పూర్ణిమ సోమవారం తెలిపారు. కళాశాలలో బి.కామ్. (సి.ఏ) నందు 11, బి.కామ్. (జనరల్) నందు 19, బి.ఎస్.సి (ఎం.బి.జడ్.సి) నందు 14, బి.ఎస్.సి. (ఎం.ఎస్.డి.ఎస్) నందు 12, బి.ఎస్.సి. (ఎం.పి.సి.ఎస్) నందు 11, బి.ఏ.లో 29 సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఇవన్నీ ఎస్.సి.కేటగిరిలో ఖాళీగా ఉన్నాయని తెలిపారు. కావున ఇంటర్మీడియట్ పూర్తి అయిన ఎస్సి విద్యార్థినులు కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పోచారం ప్రాజెక్టు.. వందేండ్ల ప్రస్థానం



- రెండు మండలాలకు గుండెకాయ పోచారం ప్రాజెక్టు
- పర్యాటకుల సందడి

నవతెలంగాణ-లింగంపేట్

నిజాం కాలంలో నిర్మాణం చేపట్టిన పోచారం ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు వరప్రదాయంగా మారింది. 100 సంవత్సరాలు దాటినా నేటికిని ప్రాజెక్ట్ చెక్కుచెదరలేదు. రెండు మండలాలకు వరప్రదాయంగా గుండెకాయలా మారింది. పచ్చని పైరులతో పోచారం ఆయకట్టు కనిపిస్తుంది. పోచారం ప్రాజెక్టు నిండగానే పర్యాటకుల సందడి మొదలైంది పోచారం ప్రాజెక్టుకు ప్రత్యేక గుర్తింపు ఉంది.

కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట్ మండల సమీపంలోని కామారెడ్డి మెదక్ జిల్లాల సరిహద్దు ప్రాంతంలో పోచారం ప్రాజెక్టు ను నిజాం నవ పరిపాలన కాలంలో నిర్మించారు. చివరి నిజాం నవాబ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ 1916 సంవత్సరంలో నిర్మాణం పనులు ప్రారంభించారు. ఈ నిర్మాణం పనులు 1922 సంవత్సర వరకు పూర్తి చేశారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం అప్పట్లోనే 27.11 లక్షల రూపాయల వ్యయం అయినట్టు అంచనా. 30 మీటర్ల ఎత్తులో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. నిర్మాణ సమయంలో ప్రాజెక్ట్ 2.2 టీఎంసీల నీటి సామర్థ్యంతో నిర్మించగా ప్రస్తుతం ప్రాజెక్టులు మట్టి పేరుకుపోవడంతో 1.82 టీఎంసీలకు తగ్గింది. ప్రాజెక్టు నిర్మాణానికి పూర్తిగా అప్పటి నిజాం నవాబ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ రాతి కట్టడం డంగు సున్నం వాడి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. ఇప్పటికీ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి 102 సంవత్సరాలు అవుతున్నా ప్రాజెక్టు చెక్కుచెదర కుండా రైతులకు సాగునీటిని అందిస్తూ.. పర్యాటకులకు ఆహ్లాదాన్ని పంచుతుంది.

భారీ వర్షాలతో ప్రాజెక్టు పొంగిపొర్లే సమయంలో దూర ప్రాంతాల నుంచి సైతం పర్యాటకులు వస్తుంటారు. సెలవు దినాల్లో, ఆదివారాలు వస్తే ప్రాజెక్టు పర్యటకులతో కిటకిటలాడుతుంది. అదేవిధంగా పర్యటకుల కోసం మెదక్ జిల్లాకు చెందిన అతిథిగృహం నిజామాబాద్ జిల్లాకు చెందిన అతిథిగృహం గతంలో నిర్మాణం చేపట్టారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నిండి పొంగిపొర్లు సమయంలో ప్రాజెక్టు తిలకించడానికి పర్యాటకులు అధికంగా వస్తారు.

రెండు మండలాలకు గుండెకాయ లాంటిది

కామారెడ్డి మెదక్ జిల్లా సరిహద్దులో ఉన్న పోచారం ప్రాజెక్టు నాగిరెడ్డిపేట్, ఎల్లారెడ్డి మండలాలకు గుండెకాయ లాంటిది. 100 సంవత్సరాల పైబడిన పోచారం ప్రాజెక్టు భారీ వరదకు సైతం చెక్కుచెదరకుండా వర్షాకాలం వస్తే పొంగిపొర్లుతుంది. పోచారం ప్రాజెక్టు ఆయకట్టు 10,500 ఎకరాల అంచన వేసి నిర్మాణం చేపట్టారు. ఏ జోన్ నాగిరెడ్డిపేట్, బి జోన్ ఎల్లారెడ్డి మండలాలు కు సాగునీరు అందించేందుకు విభజించారు. అనధికారికంగా 20 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తుంది. ఆయకట్టు సుమారు 8,000 మంది పైగా రైతులు పోచారం ఆయకట్టుపై ఆధారపడి పంటలు సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. పోచారం ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతాల్లో కాలువల ద్వారా పోచారం ప్రాజెక్టు నీటిని చెరువులోకి నింపి పంటలు సాగు చేస్తున్నారు. నాగిరెడ్డిపేట్ మండలంలోని చినూర్‌వాడి, నాగిరెడ్డిపేట్, గోల్డ్ లింగాల, లింగంపల్లి, బంజారా, తాండూర్, ఎంకంపల్లి, రాఘవపల్లి, ధర్మారెడ్డి, కన్నాపూర్, జలాల్పూర్ మత్తమాల మల్కాపూర్ ఏరారం అచ్చయ్యపల్లి పెద్దారెడ్డి బొల్లారంతో పాటు ఎల్లారెడ్డి మండలంలో మల్లయ్య పల్లి, భిక్కనూర్, శివపూర్, మీసంపల్లి, తిమ్మాపూర్, అడవి లింగాల్, కొక్కొండ లక్ష్మాపూర్, హాజీపూర్ వరకు కాలువల ద్వారా సాగునీరు అందిస్తాయి. అదేవిధంగా కాలువల ద్వారా చెరువులు నింపుతాయి. ఎల్లారెడ్డి సమీపంలోని పెద్ద చెరువు పోచారం ప్రాజెక్టు నీటి ద్వారా నింపడంతో ఆయకట్టు రైతులకు రెండు పంటలకు డోకా లేకుండా పోతుంది. అంతేకాకుండా భూగర్భ జలాలు పెరగడంతో ఖరీఫ్ మరియు యాసంగిలో రైతులకు వరప్రదాయంగా మారింది.

పర్యాటకుల సందడి

వర్షాకాలంలో పోచారం ప్రాజెక్టు నిండుకుండలా మారి పొంగిపొర్లే సమయంలో దాదాపు రెండు నెలల పాటు పర్యటకుల సందడి ఉంటుంది. హైదరాబాద్ మెదక్ కామారెడ్డి ఎల్లారెడ్డి లింగంపేట్ రామాయంపేట తాడ్వాయి తో పాటు దూర ప్రాంతాలకు చెందిన పలువురు పోచారం అందాలను తిలకించడానికి పెద్ద ఎత్తున తరలివస్తారు. ఆదివారం వస్తే ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు పర్యాటకులతో సందడి నెలకొంటుంది. దీంతో పోచారం ప్రాజెక్టు పర్యటకుల సౌకర్యం కోసం బోటు షికారు సైతం ఏర్పాటు చేశారు.

ప్రతి నెల నియోజకవర్గానికి 300 చొప్పున అందిస్తాం

- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-వేల్పూర్

బీసీలకు చేసే ఆర్థిక సహాయం నిరంతరంగా కొనసాగుతదని, ప్రతి నెల నియోజక వర్గానికి 300 చొప్పున అందిస్తామని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గ బిసి కులవత్తులలో అర్హులైన లబ్ధిదారులకు లక్ష రూపాల ఆర్థిక సహాయం చెక్కులను రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సోమవారం అందజేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దేశం లో ఏ ముఖ్యమంత్రి కూడా చేయనటువంటి మంచి పనులు పేదలకోసం సీఎం కేసీఆర్ చేస్తున్నారని తెలిపారు. బిజెపి, కాంగ్రెస్ వాళ్లకు ఎన్ని మంచి పనులు చేసిన కనబడవని, కోడి గుడ్డు మీద ఈకలు పికినట్లు వ్యవహరిస్తారని, వారికి ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లు కనబడుతదని అన్నారు. గతం లో ఏ ప్రభుత్వం లో కూడా బీడీ పెన్షన్ లు ఇవ్వలేదని, ఎన్ని కష్టాలు వచ్చిన పెన్షన్ మాత్రం టంచన్‌గా ఇస్తున్నామని తెలిపారు. పేద ఆడబిడ్డల కోసం కల్యాణలక్ష్మి ఇస్తున్నామని, ఈ పథకం కూడా గతం లో లేకుండెనని తెలిపారు. వేల కోట్ల రపాయల ఖర్చుతో ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా తయారు చేశామని అన్నారు. సంపద సష్టించి పేదలకు పంచాలి అనేది సీఎం కేసీఆర్ సంకల్పమని చెప్పారు. సాగు నీరు, ఉచిత కరెంట్, తాగునీటి కోసం లక్షల కోట్లు ఖర్చుచేసి ప్రజలకు అందిస్తున్నామని అన్నారు. విద్య వైద్యం బలహీన వర్గాలకు ఆర్థిక సహాయం అందించడం ఈ మూడు



ఆర్థికసాయం చెక్కులతో లబ్దిదారులు



బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు వేసిన మంత్రి

అంశాలపైనే తమ దృష్టి అని తెలిపారు. ప్రజల ఆశీర్వాదం తో మూడోసారి కూడా కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు.

మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు..

బాల్కొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివద్ధికి ఆకర్షితులై మండలంలోని పడగల్ హనుమాన్ నగర్ గ్రామానికి చెందిన మండల బీజేపీ, కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు సుమారు 100 మంది రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సాదరంగా ఆహ్వానించారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గ సమావేశం



సమావేశంలో పాల్గొన్న పాలకవర్గ సభ్యులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘంలో సోమవారం పాలకవర్గ సమావేశం సంఘం అధ్యక్షులు ఎగుల నర్సింలు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జూన్, జులై నెలల జమ ఖర్చులు, దీర్ఘకాళిక కొత్త రుణాలు మంజూరు చేయాలని అన్నారు. పంట రుణమాఫీ ఒకేసారి ఇవ్వాలని పై అధికారులను కోరారు. సమావేశంలో డైరెక్టర్లు మర్రి సూర్య ప్రకాష్, మాద్గి పౌలయ్య, ఎంగల బాలరాజు, లంబాడి లక్ష్మణ్, నాగం గోపిక్రిష్ణ, పార్దే నారాయణ నర్ల నర్సింలు, సీఈఓ విశ్వనాథం, సిబ్బంది పాల్గొన్నారు.

నవ తెలంగాణ దినపత్రికకు..8వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు

జిల్లా మరియు మండల ప్రజలకు,
పాఠకులకు, మిత్రులకు, అధికారులకు
అనధికారులకు, శ్రేయోభిలాషులకు,
నవ తెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అటవీ శాఖ కార్యాలయం, మం॥ రామారెడ్డి, జి॥ కామారెడ్డి

అనుదినం జన స్వరం అంటూ
వాస్తవలను వెలికితీస్తూ
ధైర్యంగా నిజాయితిగా ప్రజల
పక్షన వార్తలు రాస్తున్న
నవతెలంగాణ దినపత్రికకు,
సిబ్బందికి,
పాఠకులకు,మిత్రులకు మరియు
శ్రేయోభిలాషులకు,
8వ వార్షిక మహోత్సవ
శుభాకాంక్షలు.

భూక్యా రాములునాయక్
ఎం.పి.డి.ఓ

రాజ్‌కాంత్ రావు
ఎం.పి.ఓ

శుభాకాంక్షలతో... మండల కార్యలయము సిబ్బంది మరియు
మండల, ప్రజలు ఇందల్‌వాయి.

యశోద దేవి హాస్పిటల్ సర్జికల్ & మెటర్నిటీ

డా॥ యం. శంకర్-విజయ
యం.బి.బి.యస్
సెల్:9440898398

8వ వార్షికోత్సవం
నిర్వహించుకుంటున్న
శుభా సందర్భంగా
నవతెలంగాణ దినపత్రిక
పాఠకులకు, అధికారులకు,
మరియు శ్రేయోభిలాషులకు,

8వ వార్షికోత్సవం శుభాకాంక్షలు

పోలీస్ స్టేషన్ ఎదురుగా, పిట్లం (మం॥)జి॥ కామారెడ్డి(తెలంగాణ).

నవ తెలంగాణ దినపత్రికకు..
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
జిల్లా మరియు మండల ప్రజలకు
పాఠకులకు, మిత్రులకు ,
అధికారులకు అనధికారులకు,
శ్రేయోభిలాషులకు,
నవ తెలంగాణ 8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

శాంతేశ్వర్ పటేల్
డిసీసీబి.డైరెక్టర్
పోతంగల్ పీఏసీఎస్
అధ్యక్షులు

నవ తెలంగాణ దినపత్రికకు..
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
జిల్లా మరియు మండల ప్రజలకు
పాఠకులకు, మిత్రులకు ,
అధికారులకు అనధికారులకు,
శ్రేయోభిలాషులకు,
నవ తెలంగాణ 8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

వర్ని శంకర్
పోతంగల్
సర్పంచ్

జిల్లా మరియు మండల ప్రజలకు
పాఠకులకు, మిత్రులకు,
అధికారులకు అనధికారులకు,
శ్రేయోభిలాషులకు,
నవ తెలంగాణ 8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

ఏ నగేష్
గ్రామం పోతంగల్
మండల డివిజన్
MRPS నాయకులు

నవ తెలంగాణ దినపత్రికకు..8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
జిల్లా మరియు మండల ప్రజలకు,
ఉపాధ్యాయులకు,
పాఠకులకు, మిత్రులకు, అధికారులకు
ప్రజా ప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు,
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..

బట్టు రాజేశ్వర్
ఎంఈవో-ఉమ్మడి బాల్కొండ
మండలం

శుభాకాంక్షలతో...
మండల విద్య వనరుల కార్యాలయము సిబ్బంది బాల్కొండ.

జిల్లా మండల గ్రామ
ప్రజలకు రైతులకు మిత్రులకు,
శ్రేయోభిలాషులకు ,
ప్రజా ప్రతి నిధులకు, అధికారులకు
మరియు మిత్రులకు..
నవ తెలంగాణ దినపత్రికకు 8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు..

వి.లింగారెడ్డి
Dy. EE

పంచాయితీరాజ్ సబ్ డివిజన్-2
నిజామాబాద్

నవ తెలంగాణ దినపత్రికకు..
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
జిల్లా మరియు మండల
ప్రజలకు
పాఠకులకు, మిత్రులకు,
ప్రజా ప్రతినిదులకు,
అధికారులకు
శ్రేయోభిలాషులకు,
నవ తెలంగాణ 8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
మీశ్రేయోభిలాషీ...
మం॥ రామారెడ్డి,జి॥ కామారెడ్డి.

జిల్లా మండల గ్రామ
ప్రజలకు రైతులకు
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు ,
ప్రజా ప్రతి నిధులకు, అధికారులకు
మరియు మిత్రులకు..
నవ తెలంగాణ దినపత్రికకు 8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు..

యాదగిరి గౌడ్
ఎస్.ఐ నవీపేట్.

నవీపేట్ మం॥ నిజామాబాద్ జిల్లా.

నిజామాబాద్ జిల్లా మండల గ్రామ
ప్రజలకు రైతులకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు ,
ప్రజా ప్రతి నిధులకు, అధికారులకు
మరియు మిత్రులకు..
నవ తెలంగాణ దినపత్రికకు 8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు..

గౌతమి
దండిగుట్ట
పంచాయితి సెక్రటరీ

అఫ్రిన్
పేపర్ మిల్
పంచాయితి సెక్రటరీ

మధుసూధన్ రెడ్డి
మోపాల్ పంచాయితి సెక్రటరీ
యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు

సి.ఎచ్.సాయిలు
దూపల్లి
పంచాయితి సెక్రటరీ

నవీన్
కందకుర్తి
పంచాయితి సెక్రటరీ

బి.రాణి
నీలా
పంచాయితి సెక్రటరీ

రోజా
కళ్యాపూర్
పంచాయితి సెక్రటరీ

హున్సా నివాసికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డు



నవతెలంగాణ-బోధన్

సాలూరా మండలంలోని హున్సా గ్రామానికి చెందిన బాలే రావు భాస్కర్‌కు కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్నట్టు భాస్కర్ శనివారం తెలిపారు. ఆయన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మిషనరీ తరపున దళితుల చైతన్యానికి కృషి చేయడం, బుద్ధిని బోధనలపై గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రజలలో తీసుకెళ్తున్నందున ఆయన సేవలను గుర్తించి ఈ అవార్డు అందజేసినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా, సమత సైనిక్ దళ్, హున్సా గ్రామస్తులు, పలు దళిత సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ

నిజామాబాద్-కామారెడ్డి 1

మంగళవారం 29 ఆగస్టు 2023

సోయా పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

- బిచ్కుంద ఏడీఏ నూతన్ కుమార్

నవతెలంగాణ-జుక్కల్

సోయా పంటపైన సస్య రక్షణ చర్యలు చేపట్టాలని బిచ్కుంద ఏడీఏ నూతన్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని చండేగాం గ్రామంలో హంగర్గ క్లస్టర్ ఏఈవో విశాల్ గౌడ్‌తో కలిసి సోయా రైతులకు పంటల పైన అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సస్యరక్షణ చర్యలు పాటించాలని ఏడీఏ రైతులకు వివరించారు. అదేవిధంగా ఇతర పంటలైన పత్తి, పెసర, మినుము, కందులు పంటలను కూడా నిత్యం పరిశీలించాలని, చీడపురుగులు పెరిగే అవకాశం ఉందని, రసాయన ఎరువులను తగ్గించి, సేంద్రీయ ఎరువులను వాడాలని, మందులను వ్యవసాయాధికారుల సూచనల మేరకు వాడాలని తెలిపారు. కార్యక్రమంలో రైతులు వెంకట్‌రావ్ పటేల్, ఖండేరావ్, శివకాంత్, కపిల్, సోపాన్, కలీమ్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెపల్లెన ప్రగతి కాంతులు

- అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వ పాలన
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- మంత్రులు వేముల ఇంద్రకరణ్‌లతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- పాల్గొన్న రాజ్యసభ సభ్యులు సురేష్‌రెడ్డి
- బతుకమ్మలు, బోనాలతో ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ, మంత్రులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

అరవై ఏళ్ల దోపిడిని అడ్డుకొని, పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పల్లెలన్నీ ప్రగతిని సంతరించుకుని వెలుగు లీనుతున్నాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తొమ్మిదేళ్ల క్రితం సమైక్య రాష్ట్రంలో నెలకొని ఉన్న దుస్థితికి, ప్రస్తుతం స్వరాష్ట్రంలో సాధించిన అభివృద్ధి, సంక్షేమానికి గల వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని ఆమె కోరారు. సోమవారం మండలంలోని చౌట్‌పల్లి గ్రామంలో రూ.8.25 కోట్ల విలువ చేసే వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీ కవిత, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు కె.ఆర్.సురేష్‌రెడ్డిలతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తున్న తెలంగాణ ప్రభుత్వానికి బాసటగా నిలుస్తూ, బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మారుమూల పల్లెలు సైతం సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తున్నాయని, అన్ని ప్రాంతాలు అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి ఫలాలు అందుకుంటున్నారన్నారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ.. ఆసరా పెన్షన్ల పంపిణీతో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు గౌరవం పెరిగిందన్నారు. దేశంలోనే మరెక్కడా లేనివిధంగా అన్ని వర్గాల వారి కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధిని చూసి, పొరుగున ఉన్న మహారాష్ట్ర ప్రజలు సైతం ఇదే తరహా కార్యక్రమాలు అమలు చేయాలని, తమను తెలంగాణాలో కలపాలని కోరుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు, ప్రత్యేకించి రైతాంగం ఎంతో సంతోషంగా ఉన్నారని, ప్రభుత్వానికి మద్దతుగా పల్లెలన్నీ ఏకగ్రీవ తీర్మానాలతో మద్దతు తెలుపుతున్నాయని హర్షం వెలిబుచ్చారు. కాళేశ్వరం జలాల మళ్లింపుతో శ్రీరాంసాగర్ ఆయకట్టు రైతాంగానికి ఎంతో భరోసా ఏర్పడిందని, వర్షాభావ పరిస్థితుల్లోనూ పంటల సాగుకు ఇక బెంగ ఉండదని అన్నారు. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. పల్లెల ప్రగతే ధ్యేయంగా ప్రభుత్వం జనరంజక పాలన సాగిస్తోందని తెలిపారు. సరిహద్దు, మారుమూల గ్రామమైన చౌటపల్లిలో మును పెన్నడూ లేనివిధంగా ఈ ఒక్క గ్రామానికే అభివృద్ధి పనుల కోసం తొమ్మిదేళ్ల కాలంలో రూ.46 కోట్లను వెచ్చించినట్టు తెలిపారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..

చౌట్‌పల్లి నుంచి జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం మెట్ల చిట్టాపూర్ (కరీంనగర్ సరిహద్దు)వరకు రూ.7.48 కోట్లతో సింగిల్ లైన్ నుంచి డబుల్ లైన్ బీటీ రోడ్ ఏర్పాటు పనులకు, రూ.21లక్షల అంచనా వ్యయంతో సొసైటీ గోదాం నిర్మాణానికి, రూ.6లక్షలతో గ్రంథాలయం భవన నిర్మాణానికి, రూ.50 లక్షలతో లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం ధ్వజస్తంభం నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. అంతకుముందు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేందుకు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్సీ కవితతో పాటు రాజ్యసభ సభ్యుడు, మంత్రులకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. గజమాలతో సత్కరించి, డప్పు వాయిద్యాలు, బతుకమ్మలు, బోనాలతో స్వాగతించారు. కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షురాలు గౌతమి, జడ్పిటిసి సభ్యురాలు పెరుమండ్ల రాధా రాజాగౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్, సర్పంచ్ మారు శంకర్, ఎంపీటీసీ సభ్యులు ఏశాల నరసయ్య, సింగిల్ విండో చైర్మన్ కుంట ప్రతాపరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ముఖ్యమంత్రి అభ్యర్థి కేసీఆర్

- ఇతర పార్టీలు చెప్పగలవా?
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు

బీఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి కేసీఆర్, మరి బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ముఖ్యమంత్రి అభ్యర్థులు ఎవరు, ఆ పార్టీలు చెప్పగలవా? అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. సోమవారం మండలంలోని చౌట్‌పల్లిలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. దక్షత ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్‌కు వేసే ప్రతి ఓటు మురికి కాల్వలో వేసినట్టేనని పేర్కొన్నారు. రైతు కష్టం తెలిసిన వ్యక్తి సీఎంగా ఉన్నారు కాబట్టే ప్రతి పంటకు సాగు నీరు అందుతుందని తెలిపారు. తెలంగాణలో అభివృద్ధి జరిగిందా? లేదా? అనడానికి మారుమూల పల్లె చౌట్‌పల్లిని చూస్తే తెలిసిపోతుందన్నారు. 10 ఏళ్లలో ఈ గ్రామానికి రూ.47కోట్ల నిధులు వచ్చాయంటే ఆనందంగా ఉందన్నారు. మన బిడ్డ సీఎంగా ఉన్నాడు కాబట్టే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని తెలిపారు. ఏమీ అభివృద్ధి చేయని కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నిలదీయాలని కోరారు.

రైతు తలెత్తుకొని బతకాలని పరితపించే వ్యక్తి కేసీఆర్ : మంత్రి

రైతు తల ఎత్తుకుని బతకాలని పరితపిస్తూ తండ్రిలా పనిచేస్తున్న గొప్ప రైతు నాయకుడు, కోట్లాది రూపాయలతో గ్రామ గ్రామాన్ని అభివృద్ధి పరుస్తున్న గొప్ప వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని మంత్రి వేముల అన్నారు. ఇలాంటి అభివృద్ధి ప్రదాత ఒకదిక్కు... అబద్ధపు మాటలు చెప్పే పార్టీలు మరోదిక్కు ఉన్నాయన్నారు.

కాంట్రాక్ట్ ఏఎన్ఎంల సమస్యలు పట్టవా ?

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్
- బతుకమ్మలతో ధర్నాచౌక్ వద్ద భారీ ర్యాలీ.. నిరసన



బతుకమ్మ ఆడి నిరసన తెలుపుతున్న ఏఎన్ఎంలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

కాంట్రాక్టు ఏఎన్ఎంల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా అని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ ప్రశ్నించారు. సోమవారం నిజామాబాద్ జిల్లాలో కాంట్రాక్ట్ ఏఎన్ఎంలందరూ బతుకమ్మలను పేర్చి భారీ ర్యాలీ చేశారు. అనంతరం బతుకమ్మతో నిరసన తెలిపారు. ఏఎన్ఎంలు పాటలు పాడుతూ 'అక్క అక్క కవితక్క ఉయ్యాలో.. అయ్యతో చెప్పక్క ఉయ్యాలో.. కాంట్రాక్టు ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని చెప్పు అక్క ఉయ్యాలో' అంటూ పాటలు పాడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రెండు సార్లు యూనియన్లతో చర్చలు జరిపినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని వీడడం లేదన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న ఏఎన్ఎంలందర్నీ డైరెక్ట్‌గా రెగ్యులర్ చేయడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టకుండా మొండిగా రాత పరీక్ష ద్వారానే రిక్రూట్‌మెంట్ చేస్తామని అంటున్నదన్నారు. ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్‌లో 1520 పోస్టులు ప్రకటించి యూనియన్లతో చర్చల అనంతరం 400 పైచిలుకు పోస్టులు పెంచిందన్నారు. గతంలో లేని పోస్టులు చర్చల అనంతరం ఎలా పెరిగాయని అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర జనాభా ప్రాతిపదికన, సబ్ సెంటర్ ప్రాతిపదికన కనుక లెక్కలు తీస్తే ఏఎన్ఎం పోస్టులు పెరగడానికి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయన్నారు. దీనివల్ల రాష్ట్రంలో ఉన్న ఏఎన్ఎంలందరినీ రెగ్యులర్ చేయడానికి అవకాశం ఉంటుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండిగా రాత పరీక్ష ద్వారానే పోస్టుల్ని నింపుతామని కూర్చోవడం మూలంగా రాష్ట్రంలో కాంట్రాక్టు పద్ధతిలో గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఏఎన్ఎంలు నష్టపోతారని అన్నారు. రాత పరీక్ష అంటే కొత్తగా వచ్చిన విద్యార్థులతో వీరి పోటీ పడడమే, దీనివల్ల వీరికి నష్టం జరుగుతుందని, ఇదే వైద్య ఆరోగ్యశాఖలో గతంలో పారామెడికల్ సిబ్బందిని, మెడికల్ ఆఫీసర్లను ఎలాంటి రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేసినప్పటికీ ఏఎన్ఎంల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వంద వైఖరి ఎందుకు అవలంబిస్తున్నది అని ప్రశ్నించారు. కావున రాష్ట్ర ప్రభుత్వం మొండిగా ఉండకుండా కాంట్రాక్ట్ ఏఎన్ఎం అందరిని రెగ్యులర్ చేయాలని, లేని పక్షంలో సమ్మె ఉధృతంగా ముందుకు వెళుతుందని, ఏదైనా జరిగితే రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పుష్ప, గంగాజమున, సరోజ, కవిత, ప్రమీల, విట్టాబాయ్, జ్యోతి, రజిత, అనురాధ, అమృత, కవిత, విజయ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్

నేడు ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి తరలిరావాలి

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గొండ పిలుపు

నవతెలంగాణ-మద్నూర్

ఈ నెల 29న ఆశ కార్యకర్తల డిమాండ్ల పరిష్కారం కోసం జుక్కల్ ఎమ్మెల్యే ఇంటి ముట్టడిని చేపట్టనున్నట్టు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు సురేష్ గొండ సోమవారం పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ఆశావర్కర్లు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని తెలిపారు. ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటి ముట్టడి చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. కనీస వేతనం, ఉద్యోగ భద్రత, ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేల ఇవ్వాలని, ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు తమ న్యాయమైన 11 డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఎమ్మెల్యే హనుమంతు షిండేకు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా పిలుపులో భాగంగా రేపు ఉదయం 10:30 నిమిషాలకు జుక్కల్ నియోజకవర్గంలోని ఏడు మండల పీహెచ్సీ పరిధిలోని ఆశ కార్యకర్తలందరూ తప్పకుండా హాజరై ఎమ్మెల్యే ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

కాంగ్రెస్ ప్రచార రథం ప్రారంభం



ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని శ్రీ కాలభైరవ స్వామి దేవాలయంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్, వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి ప్రచార రథానికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి గడ్డపై కాంగ్రెస్ జెండాతో వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందుతాడని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రోజు నుంచే ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తామని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు నారెడ్డి శ్రీనివాసరెడ్డి, నాయకులు బండి పోచయ్య, నామాల రవి, బీపేట నర్సింలు, శివరాం, గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ గెలుపు కోసం గ్రామ పంచాయతీల ఏకగ్రీవ తీర్మానం

నవతెలంగాణ-రామారెడ్డి

కామారెడ్డి నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తుండటంతో మండలంలోని స్కూల్ తాండ, జగదాంబ తాండ, గొడుగు మర్రి తాండ, బట్టు తాండ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు కేసీఆర్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాన్ని ఎంపీపీ దశరథ్‌రెడ్డి, మండలాధ్యక్షులు రంగు రవీందర్‌గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ దశరథ్‌రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్‌ను అత్యధిక మెజార్టీతో గెలుపొందించి, కామారెడ్డి నియోజకవర్గాన్ని ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఎన్నికల ఖర్చు కోసం స్వచ్ఛందంగా తండవాసులు నగదును కూడా అందజేశారు. కార్యక్రమంలో రైతుబంధు మండలాధ్యక్షులు నారాయణరెడ్డి, సర్పంచులు శ్రవంత పరమేష్, రెడ్డినాయక్, రాజు నాయక్, లలితా బుచ్చిరెడ్డి, నాయకులు రవి నాయక్, గడ్డం చిన్న రవీందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, ప్రభాకర్‌రావు, సేవ్య, పడిగెల శ్రీనివాస్, పరమేష్, తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆశా యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-వర్ని(రుద్రూర్)

పీహెచ్‌సీ ఆశా యూనియన్ నూతన కమిటీని సోమవారం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా నన్నేసాబ్, అధ్యక్షురాలిగా వాణి (అంబం), కార్యదర్శిగా భూలక్ష్మి (రుద్రూర్), కోశాధికారిగా బాలమణి (సత్యనారాయణపురం), కార్యవర్గ సభ్యులుగా ఉదయలక్ష్మి, పుష్ప, లక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అటవీశాఖ అధికారుల జులుం

- మొక్కలు నాటుతామన్న అటవీశాఖ
- పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్యాయత్నం
- మంబోజిపేట్‌లో ఘటన



చికిత్స పొందుతున్న విజయ్‌కుమార్

నవతెలంగాణ-లింగంపేట్

అటవీశాఖ అధికారులు రైతుపై జులుం చేయడంతో ఆ బాధ భరించలేక అధికారుల ముందు రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ ఘటన మండలంలోని మంబోజిపేట్ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. మంబోజిపేట్ గ్రామానికి చెందిన గుర్రపు మారుతి 99 సర్వే నంబర్‌లో రెండు ఎకరాల 20 గుంటలు భూమి ఉంది. అతను మృతిచెందగా.. అతని భార్య కలవ్వ పేరుమీద తెలంగాణ ప్రభుత్వం ఈ భూమికి పాసుబుక్ అందజేసింది. సదరు భూమిని 60 సంవత్సరాలుగా సాగు చేస్తున్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో చదును చేసి పంట సాగుకు సిద్ధమయ్యారు. అటవీశాఖ అధికారులు అటవీ శాఖ పరిధిలో భూమి ఉందని రైతుకు సూచించారు. సాగు చేయకుండా అడ్డుకున్నారు. రెండు రోజులకోసారి అటవీశాఖ అధికారులు అక్కడికి వచ్చి పంట చేయవద్దని గత రెండు నెలల నుంచి వేధిస్తున్నారు. దీంతో రెవెన్యు అధికారుల చుట్టూ అటవీశాఖ అధికారుల చుట్టూ తిరిగి వారసత్వంగా వచ్చిన పాస్ పుస్తకం చూపించినా అటవీశాఖ అధికారులు కనికరించలేదు. ఖరీఫ్ సీజన్లో పంట వేద్దామంటే తరచుగా అటవీశాఖ అధికారులు అడ్డుకోవడంతో రైతు జిల్లా కలెక్టర్‌కు న్యాయం చేయాలని అర్జీ పెట్టుకున్నారు. అంతేకాకుండా సంయుక్త సర్వే నిర్వహించి అటవీ శాఖ అధికారుల వేధింపుల నుంచి కాపాడాలని కోరారు. సోమవారం జిల్లా సర్వే అధికారి అంబర్ సింగ్ ఆధ్వర్యంలో అటవీశాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సర్పంచుల సమక్షంలో సంయుక్త సర్వే నిర్వహించారు. వారం రోజుల తర్వాత నివేదికను అందిస్తానని జిల్లా సర్వే అధికారి, అటవీ శాఖ అధికారులకు, రెవెన్యూ అధికారులకు సూచించారు. అయినాగాని అటవీ శాఖ అధికారులు అ భూమిలో హరితహారంలో మొక్కలు నాటుతామని గ్రామస్తులమందు రెవెన్యూ అధికారుల ముందు తేల్చి చెప్పడంతో తీవ్ర మనోవేదనకు గురై వారి కుటుంబ సభ్యులు వాళ్ళ వదిన భాగ్యలక్ష్మి ఒంటిపై పెట్రోల్ పోసుకోవడానికి ప్రయత్నం చేసింది. దీంతో గ్రామస్థులు అడ్డుకున్నారు. కుమారుడు గుర్రపు విజయ్ కుమార్ అధికారుల ముందు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు అతన్ని చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో కామారెడ్డి ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమంగా ఉందని కుటుంబ సభ్యులు రోధిస్తున్నారు. అటవీ శాఖ అధికారుల వేధింపుల వలనే నా భర్త ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడని భార్య కావ్య ఆరోపించారు. తరచుగా అటవీశాఖ అధికారులు ఫిరోజ్ ఖాన్, పర్థీరాజ్, వినోద్, ఎఫ్ఆర్ఓ ఓంకార్ వేధించడం వల్లే ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. వారసత్వంగా వచ్చిన భూమి అటవీశాఖ పరిధిలో ఎలా ఉంటుందని వారు అధికారులను ప్రశ్నించారు.

వేధించలేను : అటవీశాఖ రేంజ్ అధికారి ఓంకార్

సదరు రైతుభూమి ఫారెస్టులో ఉంది. అందుకే రైతుకు పలుమార్లు సూచించాం. అయినా వినకుండా పంట వేయడానికి ప్రయత్నిస్తే ఆపినం. సర్వే నివేదిక వచ్చిన తర్వాత సర్వేలో వచ్చిన దాని ప్రకారం కట్టుబడి ఉంటాం. అటవీ శాఖ భూమి వస్తే మొక్కలు నాటతాం.

ఏఎన్ఎంల రాస్తారోకో



రాస్తారోకో చేపడుతున్న ఏఎన్ఎంలు

నవతెలంగాణ-తాడ్వాయి

తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఏఎన్ఎంలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం నుంచి సోమవారం భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం నిజాంసాగర్ చౌరస్తా వద్ద భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు పి.బాలరాజ్ మాట్లాడుతూ.. గత 13 రోజులుగా రెండో ఏఎన్ఎంలు సమ్మె నిర్వహిస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని వారన్నారు. అందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని జీవో నెంబర్ 16 చేర్చాలని, అలాగే 100శాతం గ్రాఫ్ సాలరీ పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఎన్‌హెచ్ఎంలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని వారన్నారు. కరోనా సందర్భంగా ప్రభుత్వ పథకాలలో అనేక సందర్భాల్లో ఏఎన్ఎంలను పనిచేయిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గ్రామీణ ప్రాంతాలకు గ్రామగ్రామాన వైద్యం అందించిన ఘన చరిత్ర రెండో ఏఎన్ఎంలదని తెలిపారు. కార్యక్రమంలో భారీ ఎత్తున ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-రామారెడ్డి

మండల సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో విజయ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ నారెడ్డి దశరథ్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమయపాలన పాటించి, సభా నియమాలను పాటిస్తూ, చర్చలో పాల్గొని, మండల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-తాడ్వాయి

మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్వాడీ టీచర్లుగా అప్‌గ్రేడ్ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాం సాగర్ చౌరస్తాలో టపాకాయలు కాల్చి, కేక్ కట్ చేసుకోని ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మినీ అంగన్వాడీ టీచర్ల వ్యవస్థాపకురాలు, రాష్ట్ర అధ్యక్షురాలు అడెపు వరలక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు రేణుక, జనరల్ సెక్రెటరీ లక్ష్మీ బాయి మాట్లాడారు. తమ మినీ అంగన్వాడీల సమస్యలు గుర్తించి ముఖ్యమంత్రి కేసీఆర్ వేతనం పెంచారని, మినీ అంగన్వాడీ కుటుంబాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. మినీ అంగన్వాడీల గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఎలాంటి ఉద్యమాలు చేయకుండానే మా సమస్యలను పరిష్కరించుకున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో కామారెడ్డి, దోమకొండ, ఎల్లారెడ్డి, బాన్సువాడ, మద్నూర్ మినీ ప్రాజెక్ట్ అంగన్వాడీలు మంజుల, అనురాధ శోభ, సుష్మ, ఉమా, పార్వతి లత, మినీ అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన వినతులకు

అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

- అదనపు కలెక్టర్ చంద్రమోహన్

నవతెలంగాణ-తాడ్వాయి

ప్రజావాణిలో వచ్చిన వినతులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణికి వివిధ సమస్యల పరిష్కార నిమిత్తం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదీదారుల నుంచి 93 వినతులు జెడ్పీ సీఈఓ సాయగౌడ్‌తో కలిసి స్వీకరించారు. ఇందులో ప్రధానంగా భూ సమస్యలు, ధరణి, భూ తగాదాలకు సంబంధించి 56 వినతులు రాగా, మునిసిపాలిటీలలో వివిధ సమస్యల పరిష్కార నిమిత్తం 8 వినతులు వచ్చాయి. కాగా పోలీసు శాఖకు సంబంధించి 6, డిఆర్‌డిఓ-8, ఆబ్కారీ శాఖకు-3, వ్యవసాయ, మహిళా శిశు సంక్షేమం, పంచాయత్ రాజ్ విభాగానికి సంబంధించి రెండేసి వినతుల చొప్పున వచ్చాయి. పౌర సరఫరాలు, విద్య, మిషన్ భగీరథ, బిసి, ఎస్సి, పశు సంవర్ధక, ఖజానా శాఖలకు సంబంధించి ఒక్కో వినతి చొప్పున వచ్చాయి. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ భూ సమస్యలు, ధరణికి సంబంధించి ఎక్కువగా వినతులు వస్తున్నాయని, తహసీల్దార్లు సాధ్యమైనంత వరకు తమ స్థాయిలో పరిష్కరించాలని, లేదా పరిష్కార మార్గాలు చూపాలని అన్నారు. ప్రతి వారం నిర్వహిస్తున్న ప్రజావాణిలో వస్తున్న వినతులను సంబంధిత అధికారులు పరిశీలించి సమస్యలను పరిష్కరించిన అనంతరం ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. మసూద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

బీసీ మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-బాల్కొండ

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ బీసీలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని, విద్య వైద్య రాజకీయ రంగాల్లో బీసీలు రాణించాలని సూచించారు. బీసీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. అనంతరం ఎన్నిక నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా మాసం గోపి, ప్రధాన కార్యదర్శిగా నాగేష్, బాల్కొండ పట్టణ అధ్యక్షుడిగా వెంకటగిరి, ప్రధాన కార్యదర్శిగా తోపారం నారాయణ, ఉపాధ్యక్షులుగా ఆరేపల్లి సాయిలు ఎన్నికయ్యారు.

మహాచండీ హోమానికి కాంగ్రెస్ జిల్లా నాయకులకు ఆహ్వానం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధర్మపురి సంజయ్ ఈనెల 29న చేయనున్న మహా చండీ హెూమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మనాల మోహన్ రెడ్డి, నిజామాబాద్ సిటీ అధ్యక్షులు కేష వేణును, మరి కొందరు ముఖ్య నాయకులను సోమవారం వెళ్లి ఆహ్వానించారు. మంగళవారం జరగనున్న చండీ హెూమానికి ప్రత్యేకంగా కలిసి రావాలని ఆహ్వానించారు.



ఆహ్వానం అందజేస్తున్న సంజయ్

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

- విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల మహార్యాలీ
- కలెక్టరేట్ వద్ద నిరసన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాష్ట్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, విద్యాశాఖ సమగ్ర శిక్ష ఒప్పంద పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగభద్రత- వెంటనే కనీస వేతన స్కేలు అమలు చేసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు డిలీప్, ప్రధాన కార్యదర్శి కే .రాజు ఉద్యోగులు కోరారు. విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు మహార్యాలీగా కలెక్టరేట్‌కు తరలివచ్చారు. ఈ సందర్భంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యాశాఖ-తెలంగాణ సమగ్ర శిక్ష ఒప్పంద పద్ధతిలో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో క్లస్టర్, రిసోర్స్, పర్సన్, భవిత కేంద్రంలో ఇన్‌క్లూసివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ మండల స్థాయిలో వివిధ హెూదాల్లో 21వేలకు పైగా ఉద్యోగులు గత 15 ఏళ్ల గా పనిచేస్తున్నామనీ తెలిపారు.



ర్యాలీగా వస్తున్న ఉద్యోగులు

రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపికై ఉద్యోగ భద్రత అర్హత కలిగి ఉన్నామనీ పేర్కొన్నారు. అన్ని అర్హతలు ఉన్న ప్పటికీ ఉద్యోగభద్రతకు నోచుకోలేదనీ వాపోయారు. ఒడిశా, హర్యానా, ఢిల్లీ, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలలో క్రమబద్ధీకరణ జరిగిందన్నారు. తమకు కనీస వేతన స్కేలు అమలు చేయడం లేదని, ఉద్యోగ భద్రత, ఆరోగ్య, ప్రమాద బీమా సౌకర్యాలు కూడా లేవనీ అన్నారు. విద్యాశాఖ నియామకాల్లో 30 శాతం వెయిటేజి కల్పించాలని, ప్రమాద వశాత్త మరణించిన ఉద్యోగి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. సహజ మరణానికి 5 లక్షలు చెల్లించాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలని కోరారు. ఉద్యోగులకు నగదు రహిత వైద్య సౌకర్యం కల్పించాలనీ, సమాన పని సమాన వేతనం చెల్లిం చాలని సుప్రీంకోరు తీర్పు చెప్పిందని అన్నారు. 2018 ఆర్సి కమిటీ ప్రతి కాంటాక్ట్ ఉద్యోగ కనీస వేతన స్కేలు ఉద్యోగి హోదాను తన నివేది కలో ప్రభుత్వ ఉద్యోగికి చెల్లించే మూలవేతనం) అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో కోశాధికారి సిహెచ్ ప్రసాద్, గౌరవాధ్యక్షులు ఆఫ్రాప్ అలీ, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

మేరు కులస్తులపై మాట్లాడిన మాటలు ఉపసంహరించుకోవాలి



మాట్లాడుతున్న మేరుసంఘం జిల్లా అధ్యక్షులు సోమ హనుమంతరావు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మేరు కులస్తుల మనోభావా లను దెబ్బతీసే లా సూది.. దారం అంటూ అధికార పక్ష నేతలు మాట్లాడిన మాటలను వెంటనే ఉపసంహ రించుకోవాలని మేరు సంఘం ప్రతినిధులు అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేరు సంఘం జిల్లా అధ్యక్షులు సోమ హనుమంతరావు మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు పలు వేదికలపై బహిరంగ సభలలో సూది దారం సామెతతో మేరు కులస్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నారని వాపోయారు. తాము కూడా బిఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతుగా ఉన్నామని, తమ కులాన్ని ఉదాహరిస్తూ కాంగ్రెస్ పార్టీ ని విమర్శించడం సరైంది కాదని అన్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమని కానీ ఒకే కులాన్ని ప్రతి సభలలో కించపరుస్తూ అవమానించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర బిఆర్ఎస్ మంత్రులు, నాయకులు మేరు కులస్తులు ను కించపరిచే విధంగా అభ్యంతరకరమైన సామెతలు చేయరాదని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మేరు సంఘం గౌరవ అధ్యక్షులు పోల్కం గంగా కిషన్, కొట్టూరు చంద్రకాంత్ వివిధ తర్గాల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- బీఎల్‌టియూ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్



కలెక్టరేట్‌కు తరలివెళ్తున్న కార్మికులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని బీఎల్‌టియూ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీనిచ్చి విస్మరించారని ఆయన విమర్శించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో మాట్లాడుతూ.. పట్టణాలు, నగరాల్లో ప్రజల ఆరోగ్యం కోసం అహర్నిశలు శ్రమించే మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని 2016లో సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిందని చెప్పారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, ఆర్మూర్ మున్సిపల్‌లో పనిచేసే ఔట్ సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వ హామీ ప్రకారం పర్మినెంట్ చేసే లోపు, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వాటర్ సప్లయ్, గార్డెన్స్, స్ట్రీట్ లైట్స్ కార్మికులకు కనీస వేతనం ఖమ్మం, రామగుండం ఇతర మున్సిపల్ కార్పొరేషన్‌లలో కనీస వేతనం 19500 అమలు చేస్తున్నారని అన్నారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. ఆర్మూర్ మున్సిపల్ లో కనీస వేతనం అమలు చేయకపోగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 8 నెలల పీఆర్సీ బకాయిలు ఇంతవరకు ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో బిఎల్ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరిగాద సిద్ధిరాములు, బహుజన మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత, బిఎల్‌టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.మధు, ఎం.రాజేందర్, బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు గంగా శంకర్, డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి నవీన్,ఎం.ఎల్లం, వాటర్ సప్లయ్ గార్డెన్స్ స్ట్రీట్ లైట్స్ యూనియన్ అధ్యక్ష , కార్యదర్శి రాహుల్, హరీష్, బహుజన శ్రామిక మహిళా సంఘం కన్వీనర్ ఆశాబాయి, ఆర్మూర్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి శ్రీను, రాజన్న, నాయకులు పాల్గొన్నారు.

6న మోటార్ సైకిళ్లు, ఆటోలు వేలం

- వేలానికి 226 వాహనాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలోగల వీధుల్లో ఆచూకీ లేకుండా వదిలివేసి వెళ్లిన వివిధ రకాల మోటార్ సైకిళ్లు, ఆటోలు మొత్తం (226) వాహనాలను పోలీసు లైన్, ఎల్లమ్మ గుట్ట, నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ నందు సీజ్ చేసినట్టు నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ నిర్మల్ ఎస్పీ ప్రవీణ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాహనాలకు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం 09-02-2023 రోజున పత్రికా ప్రకటన ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. వాహనాలకు సంబంధించిన పూర్తి వివరాలను ఆదేరోజు వెబ్ సైటులలో https://Twitter.com/cp-nizamabad https://www.facebook.com/cp.nizamabad (Citizen Services-abandoned / unclaimed vehicle list-2021)లో పొందుపరినట్టు తెలిపారు. ప్రకటన వెలువడిన నుండి (06) నెలల కాల వ్యవధి గడువు ముగిసినందున బహిరంగ వేలానికి సంబంధించిన కమిటీ ఆధ్వర్యంలో తేదీ: 06-09-2023న ఉదయం 11గంటలకు పోలీసు లైన్, ఎల్లమ్మ గుట్ట, నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ నందు హాజరు కావాలని పేర్కొన్నారు. బహిరంగ వేలంలో పాల్గొనాలనుకునేవారు ఆధార్ కార్డు, ఏదైనా గుర్తింపు కార్డులు, ఇతర వివరాలు గల పత్రాలు తీసుకొని రావాలని తెలిపారు. వివరాలకు మోటార్ వెహికాల్ ఇన్‌స్పెక్టర్ శ్రీపాల్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ : 87126-59702 సంప్రదించాలని తెలిపారు.

12 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

25 మందికి కౌన్సెలింగ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 12 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదైనట్లు ట్రాఫిక్ ఏసిపి నారాయణ తెలిపారు. పట్టుబడిన 25 మందిపై కేసు నమోదు చేసుకొని వారికి మందికి సోమవారం నగరంలోని జిల్లా టిటిఐ కౌన్సిలింగ్ సెంటర్లో కౌన్సెలింగ్ నిర్వహించారు.

గురుకులంలో కండ్లకలకపై అవగాహన

నవతెలంగాణ- నవీపేట్

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్‌లో గల నవీపేట్ సాంఘిక సంక్షేమ గురుకులంలో విద్యార్థులకు కళ్లకలకపై సోమవారం కల్పించారు. జిల్లా ఆయుష్ మెడికల్ అధికారి లక్ష్మణ్ రావు, ఫార్మసిస్ట్ ఉమా ప్రసాద్ మాట్లాడుతూ.. కళ్ళ కలక రాకుండా ప్రతిరోజు 6 మాత్రలు ఏ సమయంలోనైనా వేసుకోవాలని అన్నారు. మాత్రలు వేసుకున్న తర్వాత గంట వరకు ఆహారం, నీళ్ల తీసుకోవద్దని సూచించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యమని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాగలత, స్టాఫ్ నర్స్ లక్ష్మి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

4వేల పెన్షన్, డిక్లరేషన్‌ను అమలు చేస్తాం

- రైతులకు 24గంటల ఉచిత విద్యుత్
- రెండు లక్షల రుణమాఫీ
- మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతి రెడ్డి



గన్నారంలో గడపగడపకూ కాంగ్రెస్‌లో పాల్గొన్న భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రైతులకు నిరంతరాయంగా 24 గంటల పాటు ఉచిత విద్యుత్ అందజేస్తామని, ఇదే కాకుండా రైతులకు అదుకోవడానికి రైతన్నలకు రెండు లక్షల రూణమఫి చేసి తీరుతామని, బీడీ కార్మికులు, వృద్ధులు, వితంతువులకు, ఇతరులకు ప్రతి నెలా 4 వేల రూపాయల పెన్షన్ తప్పకుండా అందజేస్తామని, కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ రూరల్ నీయోజక వర్గ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతి రెడ్డి అన్నారు. సోమవారం ఇందల్ వాయి మండలం లోని గన్నారం గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలోని మహిళలకు ఎ ఉచిత ప్రయాణం కల్పిస్తామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇంటీ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు పూర్తి సబ్సిడీతో అందజేస్తామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలను ఇచ్చి చూపుతామని బీఆర్ఎస్ ప్రభుత్వం నీరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్, పిసిసి డెలిగెట్ శేఖర్ గౌడ్, కిసాన్ కేత్ జిల్లా అధ్యక్షుడు ముప్పగంగారెడ్డి,డిసిసి డెలిగేట్స్ వెంకటరెడ్డి, వాసు బాబు పాల్గొన్నారు.

పోడు పట్టాల సమస్యలపై సమావేశం

హాజరైన ముప్పగంగారెడ్డి



సమావేశంలో పాల్గొన్న ముప్పగంగారెడ్డి, వివిధ జిల్లాల అధ్యక్షులు

నవతెలంగాణ-మోపాల్

గాంధీభవన్ వివిధ జిల్లాల పార్టీ అధ్యక్షులు, నాయకులతో పోడు పట్టాల సమావేశం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి నిజామాబాద్ జిల్లా నుండి జిల్లా అధ్యక్షులతోపాటు ముప్పగంగారెడ్డి వెళ్లారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఖచ్చితంగా పోడు పట్టాలకు పత్రాలు కల్పిస్తామని, వారు అమ్ముకునే అధికారం కూడా కాంగ్రెస్ పార్టీ కల్పిస్తుందని, అలాగే చాలామంది గిరిజన బిడ్డలకు సంపూర్ణ హక్కులు కల్పిస్తామని సమావేశంలో వెల్లడించినట్టు ముప్పగంగారెడ్డి తెలిపారు. అకాల వర్షాల వల్ల రైతులకు పంట నష్టం వాటిల్లిందని, ఇప్పటివరకు పరిహారం చెల్లించని దద్దమ్మ ప్రభుత్వం ప్రస్తుత టీఆర్ఎస్ ప్రభుత్వమని, అతి త్వరలో ప్రజలు వారికి గుణపాఠం చెప్తారని ఆయన తెలిపారు. సమావేశంలో వివిధ జిల్లాల పార్టీ అధ్యక్షులు, కిసాన్ ఖేత్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

రాఖీ పండుగకు హెల్మెట్ గిఫ్ట్‌గా ఇవ్వండి

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- కమ్మర్‌పల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభం
- డ్రైవింగ్ లైసెన్స్‌ల అందజేత



జూనియర్ కళాశాలను ప్రారంభిస్తున్న కవిత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వచ్చే రాఖీ పండుగ సందర్భంగా సోదరులకు హెల్మెట్ గిఫ్ట్‌గా ఇటవ్వలని మహిళల సోదరీమణులకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవం, 12వందల మందికి డ్రైవింగ్ లైసెన్స్ ల అందజేత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కవిత, మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... యువత కోసం మంత్రి ప్రశాంత్ రెడ్డి డ్రైవింగ్ లైసెన్స్ లు ఇప్పించే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. యువకులు సురక్షిత మైన డ్రైవింగ్ చేయాలని సూచన చేశారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్యాలను నమ్మొద్దని యువతకు సూచించారు. రూ.112 కోట్ల పెన్షన్ లు కమ్మర్ పల్లి వాసులకు ఇస్తున్నామని, రూ.440 కోట్లతో గడిచిన పదేళ్ల లో కమ్మర్‌పల్లి అభివృద్ధికి ఖర్చు చేసామని అన్నారు.మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ...ఎన్నో ఏళ్ల కల ఈరోజు నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు.గతంలో ఎంతో మంది ముఖ్యమంత్రులు వచ్చారు.. పోయారు.. కానీ కేసీఆర్ దయ వల్ల కమ్మర్‌పల్లి వాసులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల కావాలన్నా కల నిజమైందన్నారు. కమ్మర్ పల్లిలో కవిత సహకారంతో రూ.3 కోట్ల నిధులతో స్టేడియం నిర్మించుకున్నమని, యువతకు తక్కువ కాలంలో డ్రైవింగ్ లైసెన్స్ లు అందజేస్తున్నట్లు తెలిపారు. యువకులు ఒకే రోజు స్లాట్ బుకింగ్, అదేరోజు టెస్టింగ్‌తోపాటు లైసెన్స్ కూడా పొందుతున్నారన్నారు. అనంతరం మండలంలోని నాగపూర్‌లో ఎఫ్‌డిఆర్ నిధులు రూ.45 లక్షలతో ఉప్లూర్ నుండి నాగపూర్ రోడ్డు మరమ్మతులు పనులకు, ఎంఆర్‌ఆర్ నిధులు రూ. 60 లక్షలతో కమ్మర్ పల్లి నుండి నాగపూర్ అప్రోచ్ బిటి రోడ్ పునరుద్ధరణ పనులకు, రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనం పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో రూ.8 లక్షలతో ఎస్సీ సంఘం, రూ.5 లక్షలతోయాదవ సంఘం, రూ. 5 లక్షలతో ముదిరాజ్ సంఘం, రూ.5లక్షలతో కుర్మ మల్లన్న స్వామి దేవాలయం ప్రహరీ గోడ నిర్మాణ శంకుస్థాపనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షురాలు గౌతమి, జెడ్పిటిసి సభ్యురాలు రాధా రాజా గౌడ్, సర్పంచ్ లు గడ్డం స్వామి, పాలెపు సాయమ్మ ఎంపీటీసీలు మైలారం సుధాకర్, దుబ్బాక సుప్రియ, పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్, రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీహెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



కేక్ కట్ చేస్తున్న వికలాంగులు

నవతెలంగాణ-నవీపేట్

వికలాంగుల హక్కుల పోరాట సమితి 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్క రించుకొని మండ లకేంద్రంలో సోమవారం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జాతీయ నాయకురాలు సుజాత సూర్యవంశీ మాట్లాడుతూ.. వికలాంగు లకు పింఛన్ పొందడంలో మందకృష్ణ మాదిగ కృషిఉందని అన్నారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి వికలాంగుల సమస్యలపై వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో వి హెచ్ పిఎస్ నాయకులు పంతులు గంగాధర్, బయ్యా సతీష్, లక్ష్మి, రాజు, మాణికోళ్ల గంగాధర్, ఆకారం రమేష్, ప్రవీణ్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడికి యత్నం

- కలెక్టర్‌లోకి చొచ్చికెళ్లే ప్రయత్నం చేసిన
- బిజెపి నాయకులు
- పలుమండలాల్లో నాయకుల ముందస్తు అరెస్టులు



ధన్‌పాల్, నాయకులను అరెస్టుచేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమావరం నిజామాబాద్ అర్బన్ నియో జకవర్గం నుంచి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధనపాల్ సూర్యనారాయణ, బిజెపి నాయకులు కలెక్టరేట్ ముట్ట డికి బయలుదేరారు. కలెక్టరేట్ ముట్టడిలో భాగంగా కలెక్టరేట్లోకి చర్చికి వెళ్లే ప్రయత్నం చేయగా కొంతమేరకు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పోలీసులు బిజెపి నాయకులు అరెస్టు చేశారు. ఈ సంద ర్భంగా దన్ పాల్ సూర్యనా రాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్నారని అన్నారు. బిజెపి కలెక్టరేట్ ముట్టడి పిలుపునిస్తే పోలీసులు అర్ధరాత్రి నుంచి కార్యకర్తలను ఇబ్బందుల గురి చేస్తున్నారని అన్నారు. తాము అడిగేది కేసీఆర్ ఇచ్చిన హామీలను నిరుద్యోగ భృతి, దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవన్నీ ఇవ్వకుండా మోసంపూరిత వైఖరిని ప్రజల్లో ఎండగడు తున్నామని తెలిపారు. వెంటనే అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ఉద్యమ కార్యచరణ ప్రకటించి ప్రజలతోనే పోరాటం చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఎండగడతామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దినేష్ కులాచారి, జిల్లా ఉపాధ్యక్షులు నాగొల్ల లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్కర్ లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు గడ్డం రాజు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



నవీపేట్ : ముందస్తుగా అరెస్టయిన నాయకులు

జక్రాన్‌పల్లి: నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడికి వెళ్లకుండా బిజెపి మండల నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్టు అయిన వారిలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు కిషన్ నాయక్.జిల్లా కార్యవర్గ సభ్యులు కొప్పు రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి కుంట శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు బొజ్జ సంజీవ్ గౌడ్ , గిరిజన మోర్చా మండల అధ్యక్షులు రంజిత్ నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మల్లికార్జున్, బీజేవైఎం నాయకులు జక్కం కార్తీక్, మండల ఉపాధ్యక్షులు దత్తాత్రే గౌడ్, జై డి గంగారెడ్డి. తదితరులు ఉన్నారు.

ముప్కాల్: జిల్లా కలెక్టర్ ల ముట్టడికి వెళ్లే క్రమంలో బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ లు చేశారు. అరెస్ట్ అయిన వారిలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, బీజేపీ టెలికాం నిర్వహణ కమిటీ సభ్యులు వెంకట్ నర్సయ్య, శేఖర్ పటేల్, తదితరులు ఉన్నారు.

నవీపేట్: మండల బిజెపి నాయకులను పోలీసులు సోమవారం ముందస్తు అరెస్టు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడంతో బిజెపి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని , వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో ఆదినాథ్ ఆనంద్, రామకృష్ణ, రాజేందర్ గౌడ్, పిల్లి శ్రీకాంత్, పుట్ట శ్రీనివాస్ గౌడ్, బండారి రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

మాక్లూర్:మండలంలోని బిజెపి నాయకులను, కార్యకర్తలను అర్ధరాత్రి అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అరెస్టు అయిన నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను మర్చిపోయినందున కలెక్టర్ కార్యాలయం ముట్టడికి భారతీయ జనతా పార్టీ తలపెట్టిన కార్యక్రమానికి వెళ్లకుండా బీజేపీ నాయకులను ముందస్తు అరెస్టుల చేయడం సరైంది కాదని అన్నారు. బిజెపి జిల్లా కార్యదర్శి సంతోష్, మండల అధ్యక్షులు సురేష్, శ్రీకాంత్, రవి యాదవ్, గంగాధర్, రవి గౌడ్, రాజశేఖర్, రాజేశ్వర్, తదితరులు అరెస్ట్ అయ్యారు.

బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హెచ్ రేవంత్



నియామకపత్రం అందజేస్తున్న కృష్ణయ్య

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హెచ్ రేవంత్ నియామకం అయ్యారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య నియామక ఉత్తర్వులు అందించారు. 15 సంవత్సరాలుగా బిసి ఉద్యోగుల సంక్షేమానికి, హక్కుల కోసం అవిశ్రాం తంగా పోరాడు తున్న రేవంత్ కృషిని గుర్తించిన కృష్ణయ్య ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. సంఘం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షునిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షునిగా రేవంత్ పని చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర స్థాయిలో సైతం సంఘ పటిష్టానికి కృషి చేస్తారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ...తనపై నమ్మకంతో పదవి కట్టబెట్టిన ఆర్. కృష్ణయ్యకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బిసి ఉద్యోగుల డిమాండ్ల సాధనే లక్ష్యంగా ముందుకెళతానని, హక్కుల సాధనకు రాజీలేని పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు.

రెంజల్ సాధారణ సమావేశం

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రమైన రెంజల్ గ్రామపంచాయతీలో సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్ అధ్యక్షతన సాధారణ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా వార్డులలో ఉన్న సమస్యలను వార్డు సభ్యులు సర్పంచ్ దృష్టికి తీసుకురాగా వాటి సమస్యల పరిష్కారానికి విడుతల వారీగా పరిష్కరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రత, మురికి కాలువల పరిశుభ్రం చేయడం, వీధిదీపాల ఏర్పాటు, తాగునీటి ఎద్దడి లేకుండా చూడడం తదితర అంశాలపై పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అన్నం గంగామని, పాలకవర్గ సభ్యులు సమీ రంజిత్, గంగారెడ్డి, సిరాజ్, మంగల్‌పాడ్ లక్ష్మణ్, కనకవ్వ, రేఖ, మల్లెల రాణి, గ్రామ కార్యదర్శి రాజేందర్రావు తదితరులు పాల్గొన్నారు.

నీలా, సాటాపూర్ గ్రామాల్లో సీఎస్‌సీ వైద్య పరీక్షలు

నవతెలంగాణ-రెంజల్


వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

మండలంలోని నీలా, సాటాపూర్ గ్రామాలలో సీఎస్‌సీ వైద్య బృందం లేబర్ కార్డు ఉన్నవారికి వైద్య పరీక్షలను నిర్వహించారని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా మండల కార్యదర్శి ఎస్కె నాసిర్ పేర్కొన్నారు. లేబర్ కార్డు ఉన్న వారందరికీ ఆయుష్మాన్ భారత్ కింద ఐదు లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సేవలు అందిస్తారని ఆయన అన్నారు. ఈ రెండు గ్రామాలలో లేబర్ కార్డు ఉన్న వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ డాక్టర్ సంజీవ్ కుమార్, వైద్య బృందం పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలి

- **ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు విఘ్నేష్**

నవతెలంగాణ-ఆర్మూర్



మాట్లాడుతున్న సిద్ధాల నాగరాజు

నూతన జాతీయ విద్య విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు విఘ్నేష్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మండల మహాసభ సోమవారం పట్టణంలోని సీవీఆర్ జూనియర్ కాలేజి లో నిర్వహించారు. ఈ మండల మహాసభ కు ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విఘ్నేష్ హాజరై ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం-2020 ముఖ్య ఉద్దేశం ప్రభుత్వ యూనివర్సిటీలను నీర్వీర్యం చేసి విదేశీ యూనివర్సిటీలను తీసుకురావడం దారుణమని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం అమలు అయితే విద్య అందనీ ద్రాక్షగా మారే అవకాశం ఉందని అన్నారు. ప్రైవేటు యూనివర్సిటీలలో పేద విద్యార్థుల కోసం రిజర్వేషన్లను అమలు చేయకుండా ఇష్టానుసారంగా ఫీజులను పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన జాతీయ విద్యా విధానం రద్దు కోసం అనేక పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ విద్యా విధానం కోసం అడుగులు వేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం విద్యను తన గుప్పిట్లోకి తీసుకోవాలని రాష్ట్రాల హక్కులను కాలరాయడం అప్రజాస్వామ్యం అని అన్నారు. టీచింగ్ నాన్ టీచింగ్, స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. స్కాలర్షిప్‌లు, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను అమలు చేసే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వాన్ని వేగవంతం చేయాలని అన్నారు. ఆర్మూరు పట్టణం లో ఎస్టీ గర్ల్స్ హాస్టల్ నిర్మించాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జవహర్ సింగ్, సిద్దాల నాగరాజు, నూతన మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆర్వింద్, అభి, ఉపాధ్యక్షులు శ్రావణ, అరవింద్, సహాయ కార్యదర్శులు హనుమంత రెడ్డి, మనోహర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల అరెస్ట్

నవతెలంగాణ-బోధన్

తెలంగాణ రాష్ట్ర సర్కార్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సోమవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ ముట్టడికి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా సన్నాహకాలు చేస్తున్న బోధన్ నియోజకవర్గ నాయకులను సోమవారం బోధన్ రూరల్ పోలీసులు ఎక్కడికక్కడే అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్‌రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సాలూర మండల బీజేపీ నాయకులు ముట్టెన్ ప్రకాశ్, వడ్ల మారుతి, విఠల్, పోశెట్టి, అశోక్‌గౌడ్‌ను అరెస్టు చేసి బోధన్ రూరల్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. రాష్ట్రంలో నిరసన తెలిపే స్వేచ్ఛ కూడా రాష్ట్రంలో లేకుండా పోయిందని అసహనం వ్యక్తం చేశారు. వచ్చే 3 నెలల ఎన్నికల్లో బీజేపీ చేతులల్లో చిత్తు చిత్తుగా బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం ఖాయమని అన్నారు.

కుల సంఘం భవనాలకు భూమిపూజ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

పట్టణ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పద్మశాలి, వంజరి కుల సంఘాల భవనాలకు సోమవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదేశాలతో ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పలు కుల సంఘాలకు 10 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను నిలిపివేయాలి

నవతెలంగాణ-రెంజల్

ప్రజాస్వామ్యంలో తమ స్వేచ్ఛకు భంగం కలిగించి అక్రమ అరెస్టులను నిలిపివేయాలని రెంజల్ బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. సోమవారం బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో హామీలను మరిచిందని కోరుతూ కలెక్టరేట్‌కు వెళ్లకుండా ముందు జాగ్రత్తగా నాయకులను అరెస్టు చేయడం శోచనీయమన్నారు. సోమవారం ఉదయమే బీజేపీ నాయకులైన గోపికృష్ణ, హనుమాన్లు (బుజ్జి)ని పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే, కలెక్టర్

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని ధర్మారావుపేట్ గ్రామంలో రెడ్డి సంఘంలో నూతన వధూవరులు రూప అనిల్‌ను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్, కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ వివాహానికి హజరై ఆశీర్వదించారు. ఐ.కె.పి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన వధూవరులకు రూ.15,555 కానుకగా అందించినట్లు తెలిపారు. అమ్మాయి తల్లితండ్రులు చిన్నప్పుడే చనిపోయినట్లు సూచించారు. ఆమె బాలసదన్‌లో విద్యను అభ్యసించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మనుచౌదరి, ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్, సదాశివనగర్ సి.ఐ సి.రామన్, సదాశివనగర్ బి.ఆర్.ఎస్ మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు బద్దం శ్రీనివాస్‌రెడ్డి, బడాల భాస్కర్‌రెడ్డి, ఐసీడీఎస్ సి.డి.పి.ఓ శ్రీలత, ఐ.కే.పి డి.సి.యం.లు రమేష్, సురేష్, ఎ.పి.యం రాజిరెడ్డి, సి.సి.లు తదితరులు పాల్గొన్నారు.

పోరాటానికి సహకరించాలి

- **మోస్రా మెడికల్ ఆఫీసర్‌కు వినతి**


వినతిపత్రం అందజేస్తున్న ఆశాలు

నవతెలంగాణ-వర్ని

మోస్రా మండల ఆశా కార్యకర్తలు తమ హక్కుల కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో జరుగుతున్న దశలవారీ పోరాటాలకు సహకరించాలని కోరుతూ.. సోమవారం పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ విజయ్‌కుమార్‌కు ఆశాకార్యకర్తలు వినతిపత్రాన్ని సోమవారం అందజేశారు.

ప్రమాదకరంగా గుంత

- **వాహనదారులకు ఇబ్బందులు**

నవతెలంగాణ-ఎడపల్లి


ప్రమాదకరంగా మారిన గుంత

మండలంలోని దూపల్లి గేటు దూపల్లి, పోచారం గ్రామాల మధ్య రహదారిపై గుంత ఏర్పడింది. నడిరోడ్డుపై గుంత పడడం పట్ల ద్విచక్ర వాహనదారులు సైతం అదుపు తప్పించుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు గుంతను చూసి వాహనాన్ని నడిపితేనే తప్ప అనుకోకుండా చూడకుండా వాహనాన్ని నడిపితే గుంతలో పడి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రోడ్ల భవనాల శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల గుంతను మరమ్మతు చేయించలేకపోతున్నారని పైరెండు గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నెలలు గడుస్తున్నప్పటికీ రోడ్డుపై ఏర్పడ గుంతలో చెట్టును పాతి ప్రమాద సూచిక బోర్డుగా ఏర్పాటు చేశార తప్ప గుంతను మరమ్మతులు చేయిస్తే బాగుంటుందని ప్రజలు అంటున్నారు.

బీసీ కులాల ఫెడరేషన్‌లకు నిధులు మంజూరు చేయాలి

- **బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్**

నవతెలంగాణ-తాడ్వాయి

బీసీ కులాల ఫెడరేషన్‌లకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ బీఎల్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ డిమాండ్ చేశారు. బీసీ కులాల ఫెడరేషన్‌లైన రజక, విశ్వకర్మ, మేదరి, వడ్డెర, కుమ్మరి, గౌడ, నాయి బ్రాహ్మణ, సంచార జాతులు తదితర బీసీ కులాల ఫెడరేషన్‌లకు గతంలో ఉమ్మడి రాష్ట్రంలో 50 శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేసే వారని బహుజన లెఫ్ట్ ఫ్రంట్-బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బీఎల్ఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దండి వెంకట్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వంలో గత 10 సంవత్సరాలుగా బీసీ కులాల ఫెడరేషన్‌లకు నిధులు మంజూరు చేయడం లేదని విమర్శించారు. గత సంవత్సరం కొన్ని బీసీ(ఏ) సంచార జాతులకు వ్యక్తిగతంగా 50 వేలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి కొంతమందికి మాత్రం ఇచ్చిన మిగిలిన వారికి మొండి చేయి చూపించారని ఆరోపించారు. బీసీ కులాల ఫెడరేషన్‌లకు నిధులు మంజూరు చేయాలని, గృహలక్ష్మి, డబుల్ బెడ్ రూం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఎల్ఎఫ్ కామారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి సిరిగాద సిద్ధిరాములు, బహుజన మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత, కామారెడ్డి జిల్లా నాయకులు వడ్ల సాయికృష్ణ, బీఎల్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.అంజనేయులు, బహుజన మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగామణి, సహాయ కార్యదర్శి స్వప్న, జిల్లా కోశాధికారి, మాల, భారతి, స్వామి, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బీడీ ప్యాకర్, బట్టి చాటన్ కార్మికులకు జీవనభృతి అందజేయాలి

నవతెలంగాణ-తాడ్వాయి


వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

బీడీ ప్యాకర్, బట్టి చాటన్ కార్మికులకు జీవనభృతి అందజేయాలని తెలంగాణ బహుజన బీడీ కార్మిక సంఘం బీఎల్టీయూ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముద్రకొల ఆంజనేయులు తెలిపారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో బీడీ ప్యాకర్, బట్టి చాటన్ కార్మికులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా జీవన భృతి 2016 రూపాయలు అమలు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముద్రకొల ఆంజనేయులు మాట్లాడుతూ.. బీడీ ప్యాకర్స్ బట్టి చట్టన్ కార్మికులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా 2016 రూపాయల జీవన భృతి, పెన్షన్ అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా జీవన భృతి అమలు చేయాలని, బీడీ ప్యాకర్ బట్టి చట్టన్ కార్మికులు మగవారు అనే పేరుతో వారి పేర్లను నమోదు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. వీరు లక్షల్లో బీడీ ప్యాకింగ్ రోజు తరచుగా పని చేస్తూనే ఉంటారని, రెక్కలు కష్టాన్ని నమ్ముకొని అనారోగ్యానికి గురవుతున్న కూడా వాటిని సైతం లెక్క చేయకుండా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ బీడీ పరిశ్రమలో పనిచేస్తున్నారని, వీరికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎలాంటి ఆంక్షలు లేకుండా 2016 రూపాయల పెన్షన్, జీవన భృతి ఈనెల చివరి వరకు ప్రకటన చేయాలన్నారు. లేని పక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఎల్టీయూ జిల్లా నాయకురాలు గంగామణి, బీఎల్టీయూ జిల్లా నాయకులు వడ్ల సాయికృష్ణ, కార్మికులు కృషమూర్తి, బాబు, నర్సింలు, రాజు, స్వామి, బాబు, రాజు, శివాజీ, కిషన్, నారాయణ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

డెంగీ, మలేరియా వ్యాధుల నివారణ పట్ల

జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

- **ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజ్‌కుమార్**

నవతెలంగాణ-ఎడపల్లి


మాట్లాడుతున్న వైద్యాధికారి రాజ్‌కుమార్

డెంగీ, మలేరియా వ్యాధుల నివారణ పట్ల జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజకుమార్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అంటు వ్యాధులపై పాఠశాల బాలబాలికలకు అవగాహన కల్పించాలని ఆదేశించిన నేపథ్యంలో ఎడపల్లి మండలం కుర్నాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలబాలికలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఉపాధ్యాయులు చెప్పే బోధన అంశాలను చక్కగా వింటారని ఆయన గుర్తు చేశారు. డెంగీ వ్యాధితో ఎడపల్లిలో ఓ యువకుడు మృతి చెందిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇంటి పరిసరాల పరిశుభ్రతతో పాటు ఇంటి ఆవరణలో నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. నిలువ ఉన్న నీటిలో దోమలు ఈగలు వాలితే వాటి వలన వ్యాధులు వచ్చే అవకాశాలున్నట్లు గుర్తు చేశారు. బడికి వచ్చి బాల బాలికలు ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే పాఠశాలలోనే ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను చక్కగా వినే అవకాశం ఉంటుందన్నారు. అప్పుడప్పుడు కురుస్తున్న వర్షాలకు బాల బాలికలు వర్షంలో తడవకుండా ఉండాలన్నారు. ఒకవేళ వర్షంలో తడిస్తే దగ్గు, జలుబు లాంటి వ్యాధులు వ్యాపిస్తాయని వైద్యాధికారి రాజకుమార్ అన్నారు. స్థానిక పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు తుకారాం పాఠశాలలోని బాలబాలికలకు డెంగ్యూ మలేరియాపై సలహాలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, అనుపమ, సుభాష్, అరుణ, పాఠశాల బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

గోశాలను ప్రారంభించిన పీఎస్ఆర్

నవతెలంగాణ-వర్ని(చందూర్)


గోశాలను ప్రారంభిస్తున్న సురేందర్‌రెడ్డి

మండల కేంద్రంలో శివుని ఆలయం వద్ద నూతనంగా గోవులకు రక్షణగా శివయ్య గోశాలను నిర్మించారు. కాగా సోమవారం గోశాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్‌రెడ్డి విచ్చేసి ప్రారంభించారు. దేశంలో గోవులను కాపాడే బాధ్యత ప్రతి మానవునిపై ఉందని అన్నారు. అలాగే గ్రామంలో మంజూరైన 2వ విడుత గొర్రెల పంపిణీలో భాగంగా 13యూనిట్ల గొర్రెలను లబ్ధిదారులకు అందజేశారు. శివ ఆలయ పూజారికి మంజూరు చేసిన డబుల్ బెడ్ రూమ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కర్లం సాయరెడ్డి, ప్యాక్స్ చైర్మన్ అశోక్ యాదవ్, ఉప సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, ఎంపీపీ లావణ్య రాంరెడ్డి, గోశాల కమిటీ అధ్యక్షులు వరప్రసాద్, సీనియర్ నాయకులు పోశెట్టి, అరికెల సాయరెడ్డి, కుమ్మరి బాబు, రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ నాయకుల పనిపడతాం

- **ఐదవ వార్డు ప్రజలు**

నవతెలంగాణ-జుక్కల్


డ్రయినేజీలో చెత్త తొలగిస్తున్న దృశ్యం

వచ్చే ఎన్నికల్లో ఓట్లడగడానికి వచ్చే.. ఒక్కో రాజకీయ నాయకుల పనిపడుతామని జుక్కల్ మండల కేంద్రంలోని ఐదవ వార్డు ప్రజలు అంటున్నారు. స్థానిక సర్పంచ్, ఎంపీపీ, ఎమ్మెల్యే, స్థానిక రాజకీయ నాయకులపైన మండిపడుతున్నారు. ఆదివారం సాయంత్రం కురిసిన ఐదు నిముషాల వర్షం జుక్కల్ ఐదవ వార్డులో గ్రామానికి సంబంధించిన డ్రైన్స్ నీరు పొంగిపోర్లాయి. వీధు లలో భారీగా నీరు వచ్చి చేరడంతో పాటు ఐదవ వార్డు లోకి ఒక్కసారిగా భారీగా ఊరిలోని నీరు వచ్చి చేరింది. కొంత మంది ఇండ్లలోకి నీరు చేరడంతో నిత్యావసర వస్తువులైన పప్పు, ఉప్పు, బియ్యం, గోధుమలు మొదలైనవి తడిసి ముద్దయ్యాయని తెలిపారు. ప్రగల్బాలు పలికే స్థానిక ప్రజాప్రతినిధులు ఓట్లడగడానికి మాత్రం పదిసార్లు ఇంటిచుట్టూ తిరుగుతారని, సమస్యలున్న చోట పనిచేసి పరిష్కరించరని అంటున్నారు. ఇటువంటి సమయంలో అందుబాటులో ఉండి సమస్య తీవ్రతను గుర్తించి పరిష్కరాలు చేయకపోవడం గల్లీ ప్రజల తీవ్ర ఆగ్రహం ప్రదర్శించారు.

శివాలయాల్లో అన్నదానం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని మద్దికుంటలోని శ్రీ స్వయంభు బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో, పోసానిపేట్ శ్రీ రాజరాజేశ్వర స్వామి గుడి గంటల దేవస్థానంలో సోమ వారం సందర్భ కులకు, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ నిర్వహించింది. శ్రావణ సోమవారం కావడంతో ఆలయానికి భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసింది. ఆలయ కమిటీ చైర్మన్లు గోజారి లచ్చిరెడ్డి, బండి పోచయ్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోతంగల్ కలాన్‌లో ఉమ్మడి జిల్లా పెఫి కోఆర్డినేటర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు క్రీడలకు మద్దతుగా అనుకూలంగా నినాదాలు చేస్తూ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఏర్పడి 16 సంవత్సరాల గడుస్తున్నప్పటికీ దేశవ్యాప్తంగా అనేకమైన క్రీడాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ వ్యాయామ విద్యను ప్రోత్సహిస్తూ భారత ప్రభుత్వంతో కలిసి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇవ్వడమే కాక సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తుందని ఆయన వివరించారు. అనంతరం విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. క్రీడల్లో డోపింగ్ నివారణ, వాటి అనర్థాలు గురించి సూచించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బిక్షపతి, ఉపాధ్యాయులు సంతోష్‌రెడ్డి, శుభ రత్నంబసెట్టి, షాహిన్ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని కాటేపల్లి గ్రామంలో నూతన వస్త్రధారణ కార్యక్రమానికి ఎమ్మెల్యే హనుమంత్ షిండే హాజరయ్యారు. కాటేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండలాధ్యక్షులు విజయ్ దేశాయ్ కొడుకు కూతురు నూతన వస్త్రధారణ హాజరై వారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ హనుమంత్‌రెడ్డి, బిచ్కుంద మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కండరావ్ పటేల్, శివకుమార్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృత్యువాత

నవతెలంగాణ-గాంధారి


మృత్యువాతపడిన ఎద్దు

మండలంలోని బూర్గుల్ గ్రామంలో విద్యుత్‌షాక్‌తో ఎద్దు మృతి చెందింది. గ్రామానికి చెందిన చాకలి సంజీవుకు చెందిన ఎద్దు విద్యుత్ షాక్‌తో మరణించింది. సుమారుగా రూ.60వేల నష్టం జరిగినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. విద్యుత్ శాఖ స్పందించి నష్ట పరిహారం అందించాలని రైతు చాకలి సంజీవులు కోరాడు.

నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం వర్షాలకు ఇండ్లు కూలిపోయిన నిరుపేద కుటుంబాలకు దుప్పట్లను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ మండల చైర్మన్ బుర్రి రవికుమార్, డివిజన్ ఉపాధ్యక్షులు పున లక్ష్మణ్, మండల సభ్యులు పాలకుర్తి శేఖర్, ఆవు దూత సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పింఛన్లు పంపిణీ


కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కళ్యపూర్ గ్రామంలో రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు కాశం సాయిలు ఆధ్వర్యంలో వికలాంగులకు పింఛన్లను సోమవారం పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ వికలాంగులకు ఎలాంటి ఆధారం లేదని, వారికి మరో వెయ్యి రూపాయలు పింఛన్ పెంచుతూ రూ.4016 పెంచి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, బోధన్ ఎమ్మెల్యే మొహమ్మద్ షకీల్ ఆమీర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కళ్యాపూర్ గ్రామంలో 46 మంది వికలాంగులు ఉన్నారని, వారికి అదనంగా మరో 46 వేల రూపాయలను పెంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యుడు కుమార్, వికలాంగురాలు స్రవంతి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మాచారెడ్డి నూతన ఎమ్మార్వోగా శ్వేత

నవతెలంగాణ-మాచారెడ్డి


బాధ్యతలు స్వీకరిస్తున్న శ్వేత

మా చారెడ్డి మండల నూతన ఎమ్మార్వోగా శ్వేత సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు. ఇంతకాలం ఇక్కడ పనిచేసిన ఎమ్మార్వో చింతల నరసింహులు కామారెడ్డి ఆర్‌డీఓ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

మరోసారి అవకాశమివ్వండి

- **స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి**
- **ఎత్తొండలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం**

నవతెలంగాణ-కోటగిరి


పనులు ప్రారంభిస్తున్న స్పీకర్

మరోసారి సీఎం కేసీఆర్ ప్రభుత్వా నికి అవకాశమివ్వాలని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎత్తొండ గ్రామంలో రూ.11 కోట్ల నిధులతో గ్రామంలోని అభివృద్ధి పనులు నిర్వహించారు. రెడ్డిక సంఘం భవనానికి రూ.30 లక్షలు మంజూరు చేశారు. ఎత్తొండా క్యాంపులోని శివాలయంలో పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. బాన్సువాడ నియోజకవర్గం ఆదర్శంగా నిలిచిందని అన్ని రంగాలలో ముందంజలో ఉన్నానని, నా ప్రజలే నన్ను గెలిపిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సాయిబాబు, ఆర్డీవో రాజాగౌడ్, జెడ్పీటీసీ శంకర్ పటేల్, విండో అధ్యక్షులు అశోక్ పటేల్, ఎంపీపీ సునీత శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, వేములపల్లి శ్రీనివాసరావు, రాధా, కిషోర్, మారుతి, మాజీ సర్పంచ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
4
మంగళవారం 29 ఆగస్టు 2023

కరాటేలో పతకాలు సాధించిన విద్యార్థినులు



పతకాలు అందుకున్న విద్యార్థినులు

నవతెలంగాణ-ఏర్గట్ల

సిద్దిపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ జపాన్ షోటోకాన్ కరాటే రాష్ట్ర స్థాయి పోటీల్లో మండలకేంద్రానికి చెందిన విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇందులో 33 జిల్లాలకు చెందిన 500 మంది విద్యార్థినులు పాల్గొనగా మండలకేంద్రానికి చెందిన ఎన్.శ్రీనిధి, ఎస్.లతిక బంగారు పతకాలు సాధించగా అస్నిహ భాను, జాగృతిలు వెండి పతకాలు సాధించారు. ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావ్ చేతుల మీదుగా మెమోంటోలను, ప్రశంశపత్రాలను అందుకున్నట్లు కరాటే చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ పసునూరి అవినాష్ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థినులను గ్రామస్తులు అభినందించారు.

నవోదయ ప్రవేశ పరీక్ష దరఖాస్తు 31 వరకు పొడగింపు

- నవోదయ విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ- జుక్కల్‌పల్లి

నవోదయ ప్రవేశ పరీక్షకు దరఖాస్తుకు ఈనెల 31 వరకు పొడిగించినట్లు నిజాంసాగర్‌లోని నవోదయ పాఠశాల ఉపాధ్యాయులు అభిలాష్ తెలిపారు. మండలంలోని తొర్లికొండ ప్రాథమిక పాఠశాల ఐదవ తరగతి విద్యార్థులకు ఆయన సోమవారం అవగాహన కల్పించారు. దీంతో విద్యార్థుల్లో నవోదయ ప్రవేశ పరీక్ష రాయాలని ఆసక్తి పెరుగుతుందని అన్నారు. ఆరవ తరగతిలో 80 సీట్లు ఉన్నాయని, 75శాతం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అవకాశం కల్పించనున్నట్లు నవోదయ పాఠశాల ఉపాధ్యాయులు అభిలాష్ తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు జంగం అశోక్, ఉపాధ్యాయులు ఉన్నారు.

విద్యుత్ అమరవీరులకు నివాళ్లు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

స్థానిక ఫిట్టర్స్ యూనియన్ ఏఐటీయూసికార్యాలయంలో సిపిఐ ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ కార్యదర్శి వై.ఓమయ్య మాట్లాడుతూ.. విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా 2000 ఆగస్టు 28న చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టారన్నారు. ఈ కార్యక్రమాన్ని మరో జలియన్‌వాలా బాగ్ చేయాలని ప్రభుత్వం చూసిందని, బషీర్‌బాగ్ వద్ద ప్రదర్శనను అడ్డుకుని బుల్లెట్ల వర్షం కురిపించిందని తెలిపారు. పదుల సంఖ్యలో తూటాలు దూసు కెళ్లి వందల సంఖ్యలో తీవ్రంగా గాయాల పాలయ్యారని అన్నారు. ఇందులో రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామి అమరులయ్యారని తెలిపారు. విద్యుత్తు ప్రైవేటీకరణ ఆగిపోయిందంటే అది వారి త్యాగ ఫలితమేనని, నేటికీ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందుతున్న దంటే అది ఆ ఉద్యమ ఫలమేనని అన్నారు. ఈ కీలకమైన రంగాన్ని అదానీ, అంబానీలకు అప్పగించ డానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెగబడిందని అన్నారు. వ్యవసాయరంగంలో విద్యుత్ వినియోగానికి, మోటర్లకు మీటర్లు బిగించాలని రాష్ట్రాలకు సర్క్యులర్ జారీ చేసిందని అన్నారు. కేంద్ర సూచించిన విద్యుత్ సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకే రుణాలు పొందే విధానం రూపొందించిందని తెలిపారు. ఏపీ ప్రభుత్వం మీటర్లు పెట్టడానికి హామీ ఇచ్చిన మేరకే ఆ రాష్ట్రానికి అదనంగా రుణాలు పొందడానికి, ఇతర ఆర్థికపరమైన వెసులుబాటు కల్పించిందని అన్నారు. బీజేపీయేతర ప్రభుత్వాలు తమ ఆదేశాలను పాటించకపోతే వారికి ప్రోత్సహకాలు ఉండవనే సంకేతాలు పంపిందని తెలిపారు. విద్యుత్ సంస్కరణల పేరుతో రాష్ట్రాలపై బెదిరింపులు, ఆంక్షలు పెంచిందని అన్నారు. ఆనాడు కమ్యూనిస్టుల నాయకత్వంలో పెద్ద ఉద్యమాలు చేయబట్టే ఆస్తులు కాపాడగలిగామని, ధరలు పెరగకుండా ప్రైవేటుకు సంస్థలను అమ్మకుండా ఆపగలిగామని తెలిపారు. అందుకే ఆనాటి విద్యుత్ పోరాట స్ఫూర్తితో తిరిగి ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం నేడున్నదని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు అనిల్, పి.హనుమాన్లు, దేవేందర్, గంగాధర్, ఆలీ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

ఎమ్మెల్యే, పీయూసీసి చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి మున్సిపల్ పరిధిలో పెర్కిట్‌లో సోమవారం పలు అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వ్యయం 11 కోట్ల 20 లక్షలు, నాయీబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్‌కు 3 లక్షలు, యాదవ సంఘం కమ్యూనిటీ హాల్‌కు 8 లక్షలు, రజక సంఘం కమ్యూనిటీ హాల్‌కు 3 లక్షలు, గుండ్ల సంఘం కమ్యూనిటీ హాల్‌కు 3 లక్షలు, విడిసి కమ్యూనిటీ హాల్‌కు 5 లక్షలతో భూమిపూజ చేశారు. గంగపుత్ర కమ్యూనిటీ హాల్‌కు 6 లక్షలు, రజక-2 కమ్యూనిటీ హాల్‌కు 3 లక్షలు, గౌడ సంఘం కమ్యూనిటీ హాల్‌కు 5 లక్షలు, మాల సంఘం కమ్యూనిటీ హాల్‌కు 5 లక్షలు, దేవంగ కమ్యూనిటీ హాల్‌కు 3 లక్షలు మంజూరైనట్టు తెలిపారు. ఈకమ్యూనిటీ హాళ్లకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్న, బీఆర్ఎస్ నాయకులు పండిత్ పవన్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ విద్యుత్తు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పోరాడుదాం

- ప్రజా పంథా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి. ప్రభాకర్

నవతెలంగాణ-ఆర్మూర్

విద్యుత్ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ, కరెంట్ చార్జీలుతగ్గించాలని, ఆగస్టు 28న 2000 సంవత్సరంలో రైతాంగం చలో అసెంబ్లీ కార్యక్రమంపై చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విచక్షణారహితంగా జరిపిన తుపాకీ కాల్పుల్లో రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి లను ముగ్గురిని బలి తీసుకుని, వందలాది మంది రైతుల కాళ్లు, చేతులు విరిగిన తుపాకీ తూటాలు దిగిన మునుముందుకే సాగిన చలో అసెంబ్లీ పోరాటమని సిపిఐ ఎంఎల్ ప్రజా పందా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ప్రభాకర్ అన్నారు.బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొస్తున్న మోటార్లకు మీటర్లు పెట్టే జాతీయ విద్యుత్తు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పోరాడడమే ఆ త్యాగమూర్తులకు నిజమైన నివాళి అర్పించిన వాళ్ళం అవుతామని పట్టణంలోని లో సిపిఐ ఎం ఎల్ ప్రజా పందా డివిజన్ కార్యాలయం సోమవారం కుమార్ నారాయణ భవన్‌లో విద్యుత్ అమర వీరులు కామ్రేడ్స్ విష్ణు వర్ధన్ రెడ్డి, బాలస్వామి, రామకృష్ణ 23వ వర్ధంతి సభ జరిగింది.ఈ సభకు ఎం ముత్తెన్న అధ్యక్షత వహించారు. ప్రభుత్వ రంగాలను కాపాడుకోవలంటే ప్రజా ఉద్యమం నిర్మిచాడమే ఒక్కటే ఆయుధం అని ఆయన అన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి బిదేవరం, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ, జిల్లా నాయకులు ఎం ముత్తన్న, ఎస్ సురేష్ ,సత్యక్క, ఆర్ రమేష్, కే రాజేశ్వర్, జి కిషన్, తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి, రామడుగు ప్రాజెక్టులు పరిశీలించిన టూరిజం జీఎం



ప్రాజెక్టును పరిశీలిస్తున్న అధికారులు

నవతెలంగాణ-ధర్పల్లి

మండ లంలోని రామడుగు ప్రాజెక్ట్, ధర్పల్లి ఊర చెరువులు త్వరలో టూరిజం ప్రాంతాలుగా మాం నున్నాయి. ఇందులోభాగంగా సోమవారము తెలంగాణ టూరిజమ్ కార్పొరేషన్ అధికారి బి మనోహర్ రావ్ ఆదేశాల మేరకు జియం ఇబ్రహిం తన బృందంతో రామడుగు ప్రాజెక్ట్, ధర్పల్లి ఊర చెరువులను సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రూరల్ ఎమ్మెల్యే, రాష్ట్ర ఆర్టీసీ చేర్మెన్ ఆదేశాలనుసారం ఈప్రాంతాలను సందర్శించడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంతాల్లో బోటింగ్ ఏర్పాటు చేందుకు తెలంగాణ టూరిజం పరిశీలిస్తుందని అన్నారు. ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే చిరకాల కోరిక ధర్పల్లి ఊర చెరువు,రామడుగు ప్రాజెక్టులు పర్యాటక కేంద్రాలు తీర్చిదిద్దడం అని అన్నారు. పర్యాటకులు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈరెండు ప్రాంతాలు పర్యాటక కేంద్రానికి ఎంతో అనుకూలంగా ఉన్నాయని, ఇక్కడ బోటింగ్ ఏర్పాటు చేయడంవల్ల ఈప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆమె అన్నారు. వారి వెంట ఎంపిడిఓ లక్ష్మణ్, డైరెక్టర్ సభావత్ శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో ఈ-పాస్ సమస్య లేకుండా అడ్మిషన్ ఇవ్వాలి

- 104 కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి
- ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

సంక్షేమ హాస్టళ్లలో ఈ పాస్ సమస్య లేకుండా విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నగర కార్యదర్శి పోశమైన మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న పోస్ట్ మెట్రిక్ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వడం లేదన్నిరు. ఇ-పాస్ ఆన్లైన్‌లో నమోదు చేసుకున్న తర్వాతనే హాస్టల్‌కు రావాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ శాఖ అధికారులు విద్యార్థులకు తెగేసి చెప్పారన్నారు. విద్యార్థులు ప్రైవేట్ హాస్టల్లో డబ్బులు కట్టి ఉండలేక సుదూర ప్రాంతాల నుండి కాలేజీకి రావడంకోసం బస్సు సౌకర్యం లేక ఇంటికి వెళ్ళిపోయారని అన్నారు. అయితే ఇప్పుడు మళ్ళీ ఇ-పాస్ ఆన్లైన్ సమస్య ఉందని హాస్టల్లో అడ్మిషన్ ఇవ్వడం కుదరదని చెప్పడం వల్ల ఈ రెండు నెలలు కూడా విద్యార్థులు చదువులో వెనుకబడి డ్రాప్ అవుట్స్ పెరిగే అవకాశం కూడా ఉందని తెలిపారు. దీనికి బాధ్యత ఎవరు వహిస్తారు అని చెప్పి ప్రశ్నించారు. విద్యార్థులకు న్యాయం చేయాలని కోరగా కలెక్టర్ సమస్యను వెంటనే పరిష్కరించారని కృతజ్ఞతలు తెలియజేశారు. కాలేజీలో అడ్మిషన్ తీసుకొని హాస్టల్‌లో అడ్మిషన్ ఇవ్వలేదని ఇంటికి వెళ్లిన విద్యార్థులందరికీ కూడా హాస్టల్ సౌకర్యం కల్పిస్తున్నామని అధికారులు నోటీసులు పంపించాలని అన్నారు. లేనియెడల విద్యార్థులందరితో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు విశాల్, నగర నాయకులు సంతోష్, తమన్ రాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



వినతిపత్రం అందజేస్తున్న 104 ఉద్యోగులు

104 కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ద్వారా 104 ఉద్యోగులు సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ రమేష్ బాబు మాట్లాడుతూ.. 2008 నుండి 104లో పనిచేసే కాంట్రాక్ట్ ఉద్యోగులు కనీస వేతనాలు అమలు కాక ఉద్యోగ భద్రత పొందక పని భారం ఎక్కువై అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమం సందర్భంగా ఇప్పటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కాంట్రాక్ట్ ఉద్యోగులను తెలంగాణ ఏర్పడిన తర్వాత రెగ్యులరైజ్ చేస్తామని హామీనిచ్చారని తెలిపారు. రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు అవుతున్నప్పటికీ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయకుండా కనీస వేతనాలు అమలు పరచకుండా శ్రమ దోపిడీని చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనను పునుకోవాల్సి వస్తుందని అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 104 కాంట్రాక్ట్ ఉద్యోగ సంఘం నాయకులు రాజేష్, సురేష్, భూమేష్, గంగాధర్, కవిత, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 132 ఫిర్యాదులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 132 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ యాదిరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్ డీపీఓ జయసుధలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో

కేంద్ర విద్యుత్ బిల్లుకు వ్యతిరేకంగా పోరాడాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

నవతెలంగాణ-కంఠేశ్వర్

విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర విద్యుత్ బిల్లుకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు పిలుపునిచ్చారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ విద్యుత్ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ.. 2000 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి తెలుగుదేశం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలపై భారాలు మోపే విధంగా విద్యుత్ చార్జీలు పెంచారన్నారు. దాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 100 రోజులకు పైగా పెద్ద ఎత్తున ప్రజలు పోరాటం చేయడం జరిగిందని అన్నారు. ఆగస్టు 28న జరిగిన చలో హైదరాబాద్ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున కదిలి రావడంతో అప్పటి ప్రభుత్వం పోలీసులతో కాల్పులు జరిపించి ముగ్గురిని (రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి) బలిగొందన్నారు. వందలాది మంది పోలీసు లాటీలు, తూటాలకు గాయాల పాలయ్యారని తెలిపారు. దీంతో ప్రభుత్వాలు నేటికీ విద్యుత్ చార్జీల పెంపుదలకు ఒకటికి పదిసార్లు ఆలోచించే పరిస్థితి వచ్చిందని ఆయన అన్నారు. కానీ నేడు కేంద్ర ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థను తన గుప్పిట్లోకి తెచ్చుకోవటానికి కేంద్ర విద్యుత్ బిల్లును తీసుకొచ్చి రెగ్యులేటరీ అథారిటీని ఏర్పాటు చేసిందన్నారు. దీని మూలంగా ప్రజలపై మరిన్ని విద్యుత్ వారాలు పడే ప్రమాదం ఉందని, దీనికి వ్యతిరేకంగా రాబోయే కాలంలో విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తిగా పోరాటాలకు ప్రజలను సన్నద్ధం చేయాలని ఆయన అన్నారు. కేంద్ర బిజెపి విద్యుత్ బిల్లును వెనక్కు తీసుకొని ఎడల జరగబోయే పరిణామాలకు బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ద వెంకటరాములు, నూర్జహాన్ మల్యాల గోవర్ధన్, జిల్లా కమిటీ సభ్యులు సుజాత, నగర కమిటీ సభ్యులు కృష్ణ, కటారి రాములు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

ఆల్ ఇండియా క్యారం సంఘం గౌరవ ఉపాధ్యక్షుడిగా సంతోష్ కుమార్



నవతెలంగాణ-కంఠేశ్వర్

ఆల్ ఇండియా క్యారం సంఘం గౌరవ ఉపాధ్యక్షుడిగా జిల్లా క్యారం సంఘం అధ్యక్షుడు, నవ్య భారతి గ్లోబల్ పాఠశాల చైర్మన్, క్యాతం సంతోష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవలే నగరంలోని నవ్య భారతి గ్లోబల్ పాఠశాలలో ఐపీఎల్ 20- 20 మాదిరిగా అంతర్జాతీయ స్థాయిలో డెక్కన్ ప్రీమియర్ క్యారం లీగ్ సీజన్ 2 సంతోష్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాతం సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. క్యారం అభ్యున్నతికి గ్రాస్ రూట్ మారుమూల గ్రామాల క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఎంపిక పట్ల రాష్ట్ర బాస్కెట్బాల్ సంఘం అధ్యక్షులు మంతెన రాజేందర్ రెడ్డి, ఒలంపిక్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఈగ సంజీవరెడ్డి, బొబ్బిలి నర్సయ్య జిల్లా క్యారమ్ సంఘం కార్యదర్శి భూమారెడ్డి , పేట సంఘం అధ్యక్ష, కార్యదర్శులు విద్యాసాగర్ రెడ్డి మల్లేష్ గౌడ్, సభ్యులు, ఇతర సంఘాల ప్రతినిధులు, కోచ్ నాగరాజు తదితరులు అభినందిచారు.

మలావత్ పూర్ణకు సన్మానం



పూర్ణను సన్మానించిన న్యాయవాదులు

నవతెలంగాణ-ఆర్మూర్

న్యాయస్థానం బార్ అసోసియేషన్‌లో అధ్యక్షుడు సరసం చిన్నారెడ్డి అధ్యక్షతన న్యాయమూర్తులు నసీం సుల్తాన వేముల దీప్తి అధ్వర్యంలో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన సిరికొండ మండల వాస్తవ్యురాలు మాలవత్ పూర్ణ కోర్టుకు విచ్చేసిన సందర్భంగా సోమవారం ఆమెకు శాలువాతో సత్కరించారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అశోక్, ట్రెజరర్ అరుణ్, గ్రంథాలయ కార్యదర్శి తుమ్మ సుకేష్, సీనియర్ న్యాయవాదులు తులసి దాస్, పండిత్ ఏలేటి గంగాధర్, కిష్టయ్య నర్సయ్య, మోహన్, కొండ్ర కృష్ణంరాజు, ఆవారి రమేష్, జూనియర్ న్యాయవాదుల రాజేందర్, శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

- తహశీల్దార్‌కు మేరుకులస్తుల వినతి

నవతెలంగాణ-ముప్కాల్

అభివృద్ధి పనుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రివర్యులు వేముల ప్రశాంత్ రెడ్డి (మేర కులస్తుల)ను ఉద్దేశించి మాట్లాడడం సరైంది కాదంటూ సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో 'మేర కులస్తులు' మంత్రి వాఖ్యలను నిరసిస్తూ తహశీల్దార్ వనజ రాణికి వినతిపత్రం సమర్పించారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి ప్రస్తావించిన 'సూది కథ' ను తెలియపర్చారు. మంత్రి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా సంఘం పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో మంగళవారం మంత్రి దిష్టిబొమ్మను దహనం చేయనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కొట్టురు గంగాధర్, ప్రధాన కార్యదర్శి ఓదెలు నాగేశ్వర్, ఉపాధ్యక్షులు వరగంటి శ్రీనివాస్, కోశాధికారి ధరవస్తు రవీందర్, కొట్టుర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న మేరుకులస్తులు

ఈజీఎస్ పనులపై సామాజిక తనిఖీలు

నవతెలంగాణ-ముప్కాల్

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో '2వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక' ఏర్పాటు చేశారు. జిల్లా డీఆర్డీఏ పీడీ సమక్షంలో ఉపాధిహామీ పథకంపై ఆడిట్ చేపట్టారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని వేంపల్లి, నల్లూరు, కొత్తపల్లి, వెంచిర్యాల, రెంజర్ల, నాగంపేట్ గ్రామాలలో వారం రోజులుగా డీఆర్పీలు చేపట్టిన ఉపాధిహామీ పనులపై విచారణ చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ సామ పద్మ, జిల్లా డీఆర్డీఏ పీడీ చందర్ నాయక్, ప్రొసీడింగ్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపీడీవో దామోదర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఏపీవోలు ఇందిరా, అనిల్ కుమార్, డీఆర్డీఏ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఎస్ఆర్పీలు, టెక్నికల్ అసిస్టెంట్లు దత్తు, పంచాయతీ సెక్రెటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు..



సామాజిక తనిఖీలో పాల్గొన్న ఈజీఎస్ అధికారులు, సిబ్బంది

ఎస్సీ కమ్యూనిటీ ప్రహరి గోడ నిర్మాణానికి నిధులు మంజూరు

నవతెలంగాణ-వేల్పూర్

మండలంలోని జానకంపేట గ్రామ మాదిగ దండోరా కమ్యూనిటీ ప్రహరీ గోడ నిర్మాణానికి మూడు లక్షల 50 వేల నిధులు మంజూరైనట్టు సంఘ సభ్యులు వినయ్ జంగం అశోక్ సోమవారం తెలిపారు నిధులు మంజూరు చేసిన మంత్రి ప్రశాంత్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సౌడ రమేష్, సంఘసభ్యులు జంగం అశోక్, కే వినయ్, జంగంకాంతయ్య, జంగం పద్మారావు, కే, రమేష్, ఇందూరు బావన్న, భాను, పాల్గొన్నారు.

ఒకేషనల్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మోపాల్

మండలంలలోని కంజర్‌లోగల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం పూర్వ ప్రాథమిక ఉపాధ్యాయ శిక్షణ ఒకేషనల్ కోర్సులో ప్రవేశానికి అర్హత గల బాలికల నుండి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి జి మాధవి లత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023లో ఎస్ఎస్సి ఉత్తీర్ణులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. ఎస్ఎస్సిలో సాధించిన జిపిఏ మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయించబడునని, అర్హత గల బాలికలు వెంటనే తమ విద్యార్హతల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తీసుకొని కళాశాలలో ఈనెల 29 మంగళవారం సంప్రదించాలని తెలిపారు.